నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 18-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:64 పేజీలు:6 వెల: రూ.1/-

బైకును ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్.. మూడేళ్ల వయసున్న కవలలు దుర్మరణం

పుణె, అక్టోబర్ 17: మహారాష్ట్రలోని పుణె సిటీలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మూడేళ్ల వయసున్న తన ఇద్దరు కవల కుమార్తెలు, భార్యతో కలిసి స్కూటీపై వెళ్తున్న ఓ వ్యక్తిని వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ కింద పడిపోవడంతో తలలకు గాయాలైన చిన్నారులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూటీ నడుపున్న తండ్రి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

పుణెలోని విశ్రాంత్ వాడి చౌక్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పిల్లల మృతదేహాలను పోస్టు మార్టానికి పంపించామని, తీవ్రంగా గాయపడిన తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని పోలీసులు తెలిపారు. ప్రమాదం అనంతరం పారిపోయిన ట్యాంకర్ డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఎన్‌కౌంటర్, దళ కమాండర్ నగేష్ మృతి.. కొనసాగుతున్న ఆపరేషన్!

హైదరాబాద్, అక్టోబర్ 17: తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. దీంతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ దళ కమాండర్ ఎన్‌కౌంటర్ కావడంతో ఏజెన్సీ ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిజాపూర్ జిల్లా పోలీస్ స్టేషన్ సహాయక ప్రాంతమైన కొరంజెడ్-బందెపరా అడవుల్లో ఎయిడెడ్ ఏరియా కమిటీ ఇన్‌చార్జి డీవీసీఎం నగేష్, సెక్రటరీ ఏసీఎం బుచ్చన్న, ఏసీఎం విశ్వనాథ్, మరో 15-20 మంది సాయుధ మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో పోలీసులు, ఎస్‌టీఎఫ్, ప్రత్యేక బలగాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు బయలుదేరాయి. మంగళవారం ఉదయం బందేపరా అటవీప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది.

ఎన్‌కౌంటర్ స్థలం నుండి మావోయిస్టుల మృతదేహాలు, ఏ కే 47 ఆయుధాన్ని పోలీసులు స్వాధీనం.చేసుకున్నారు. కోరంజెడ్-బందెపరా అటవీప్రాంతంలో మావోయిస్టులు క్యాంపు ఏర్పాటు చేసుకున్నట్లు పోలీస్ బలగాలు గుర్తించ్చాయి. ఎన్‌కౌంటర్ లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం ఆపరేషన్ కొనసాగిస్తూ గాలింపు చర్యలు చేపడుతున్నారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ జరగడంతో తెలంగాణ ఏజెన్సీ మండలాలలోని పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఏ క్షణమైనా మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడవచ్చునని పోలీసులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో పోలీసులు ముమ్మర తనిఖీ చేపడుతున్నారు.

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు బ్రిటన్ జీవితకాల సాఫల్య పురస్కారం

లండన్ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్): భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్(90)కు బ్రిటన్‌లో జీవితకాల సాఫల్య గౌరవాన్ని ప్రకటించారు. ఆర్థిక, రాజకీయ రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా భారత్-బ్రిటన్ విజేతల సంఘం ఈ అవార్డును ప్రకటించింది. బ్రిటన్‌లోని భారత విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘం(ఎన్ఐఎస్ఏయూ) త్వరలోనే దిల్లీలో మన్మోహన్‌కు ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. బ్రిటిష్ విశ్వవిద్యాలయాలలో చదివి లబ్ధప్రతిష్ఠులైన భారతీయ విద్యార్థులకు ఇచ్చే అవార్డు ఇది. భారతదేశ భవితకు సారథులైన యువత నుంచి ఈ గౌరవం పొందడం తనను ఎంతో కదిలిస్తోందని మన్మోహన్ లిఖిత సందేశంలో పేర్కొన్నారు.

ఆహ్వానం! స్వాగతం!!

విశాలాక్షి వృద్ధుల ఆశ్రమం & విశాలాక్షి సాహిత్య మాసపత్రిక

వార్షికోత్సవ సంబరాలు

కథ, కవిత, మినీ కథ, కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

గౌరవ అతిథి: శ్రీ కాకాని గోవర్ధన రెడ్డి గారు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామాత్యులు

సభాధ్యక్షులు: శ్రీ అమరావతి కృష్ణారెడ్డి గారు, 25 కళా సంఘాల అధ్యక్షులు

విశిష్ట అతిథి: శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు గారు, పూర్వ ఐఏఎస్ & ప్రముఖ సాహితీ వేత్త

ఆత్మీయ అతిథి: శ్రీ ఎమ్మెస్ రామిరెడ్డి గారు, ప్రముఖ రచయిత

విశాలాక్షి పురస్కార స్రవంతులు: డా॥ పాలంకి రాధిక, M.A., Ph.D., వి.ఆర్. కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపాల్; శ్రీ చలంచర్ల భాస్కర రెడ్డి, తెలుగు భాషోద్యమ నాయకులు

వేదిక: బొమ్మహాళి, మిద్దెపైన A.C. హాలు, నెల్లూరు. తేది 29-10-2023 ఆదివారం సా॥ గం॥ 6.05 నిలకు

మామిడిపూడి రామకృష్ణయ్య గారి స్మారకంగా వెలువడుతున్న విశాలాక్షి విరజాజులు కార్టూన్ సంకలనం ఆవిష్కరణ జరుగుతుంది

కోసూరు రత్నం, నిర్వాహకులు, పట్టాపర్; ఈతకోట సుబ్బారావు, సంపాదకులు

నేటి కందం- నేటికి అందం

కం॥ కూ బరమను పాత్రలతో
గ్లాబటగా పేరుగాంచ కూరిమి మీకన
"బి బి సి" నిడినమున
బూబు ఉ "స్థాపించినారు విజ్ఞులతోడనే॥

(18-10-1922 బీబీసీ స్థాపన..)

-రాధశ్రీ

సెల్:9494481210

బతుకమ్మ చీరలను కాలుస్తారా..?

నేతన్నల కన్నీళ్లు తుడిచే గొప్ప పథకం అది : సీఎం కేసీఆర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి): బతుకమ్మ చీరలను కాలుస్తున్న నేతలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అప్పుల పాలైన నేతన్నల కన్నీళ్లు తుడిచే గొప్ప పథకం అది అని కేసీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

కేటీఆర్ మీ ఎమ్మెల్యే కావడం మీరంతా అదృష్టవంతులు అని కేసీఆర్ పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యల విషయంలో నాపై పోరాటం చేసి వారికి కావాల్సిన అవసరాలు, మరమగ్గాలను ఆధునీకరించేందుకు డబ్బులతో ఇతర సదుపాయాలు తీసుకొచ్చారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల పరిస్థితి మార్చి.. ఇవాళ చల్లగా బతికే పరిస్థితి తీసుకొచ్చారు. సోలాపూర్ ఎలా ఉంటదో సిరిసిల్ల అలా కావాలి. మీకు ఒక్క మాట హామీ ఇస్తున్నా. మళ్లీ మనమే గెలవబోతున్నాం. చేనేత కార్మికుల అవసరాలు తీర్చడానికి నేను ప్రభుత్వం మీ వెంట ఉంటది.. అని హామీ ఇస్తున్నానని కేసీఆర్ తెలిపారు.

కొంత మంది దుర్మార్గులు ఉంటారని ప్రతిపక్షాలను ఉద్దేశించి కేసీఆర్ మండిపడ్డారు. నీచాతీ నీచంగా, రాజకీయం చేసే చిల్లరగాళ్లు ఉంటారు. చేనేత కార్మికులు బతకాలి. మరమగ్గాలు నడవాలి. అవన్నీ జరగాలంటే వారికి పని పుట్టించాలి. ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకోవాలి. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలకు ప్రభుత్వం ఉచితంగా బట్టలు అందిస్తోంది. కనీసం కోటి కుటుంబాలకు నిరుపేదలకు బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చాం. ఆ పథకం ద్వారా రూ. 300 కోట్లతో ఇక్కడ పరిశ్రమకు పని దొరుకుతోంది. పేదలకు బట్టలు అందుతున్నాయి. కానీ కొంత మంది దుర్మార్గులు ఆ చీరలను తీసుకుపోయి కాలవెట్టి మాకు ఈ చీరలు ఇస్తారా..? ఆ చీరలు ఇస్తారా..? అని అంటున్నారు. నిన్ను ఎవరు కట్టుకోమన్నారు.. ఎవరైనా బతికాలిడారా..? అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఇక్కడ ఉరి పెట్టుకుని అప్పులపాలైన చేనేత కార్మికుల కన్నీళ్లు తుడిచే గొప్ప మానవతా దృక్పథంతో చేపట్టిన పథకం అది. ఇక్కడ పని చేస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ ఆ పథకం ప్రతిపాదిస్తే.. కేబినెట్ ఆమోదించింది.. చేనేత కార్మికులను కాపాడుకోవాలని చేసుకున్నాం. కొందరు దుర్మార్గాల మాటలను నమ్మొద్దు, వినొద్దు అని కేసీఆర్ సూచించారు.

కాంగ్రెస్ పార్టీ భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉంది : సీఎం కేసీఆర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెద్ద ప్రమాదం పొంచి ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ఆ పార్టీ తన భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉందని, రైతులకు మళ్లీ కష్టాలు తీసుకొస్తదని కేసీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఇవాళ ఎక్కడా చూసినా పచ్చటి పంట పొలాలతో ఒక బెత్తడి జాగా ఖాళీ లేకుండా వరి నాట్లు కనడబుతున్నాయని కేసీఆర్ తెలిపారు. ఇది చాలా సంతోషం. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించే నా తెలంగాణ బిడ్డలు.. సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో, వచ్చే ప్రభుత్వంలో సన్నబియ్యం ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టుకున్నామని కేసీఆర్ తెలిపారు.

అబద్దాలు, మోసపు మాటలతో, ఆపద మొక్కులు మొక్కుతూ వచ్చే వారుంటారు.. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ సూచించారు. కేటీ రామారావు గుణమేందో. గణమేందో మీకే ఎక్కువ తెలుసు. ఇక్కడ రావాల్సినవి వచ్చాయి. గొప్ప విద్యాకేంద్రంగా తీర్చిదిద్దుతాం. నీళు పుష్కలంగా వచ్చాయి. అన్ని హంగులు సిరిసిల్ల ప్రాంతానికి ఏర్పడే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఆపద మొక్కులు మొక్కే వారు చాలా మంది వస్తుంటారు. ఒక పెద్ద ప్రమాదం పొంచి ఉన్నది. రైతు సోదరులను హెచ్చరిస్తున్నా. మూడు సంవత్సరాలు రాత్రింబవళ్లు కష్టపడి ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. రైతుల భూములు క్షేమంగా ఉండాలి. కౌలుకు ఇచ్చినంత మాత్రాన ఇంకోకరి పరం కావొద్దు అని ధరణిని తీసుకొచ్చాం. రిజిస్ట్రేషన్లు పావుగంటలో అయిపోతున్నాయి. ధరణి వల్ల 98 శాతం మంది రైతులకు మేలు జరిగింది. కాంగ్రెస్ పార్టీ భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉంది. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో విసిరేస్తారట. మళ్లీ వీఆర్‌వోలు, గిర్దావర్‌లు వాని భూమి వీనికి రాసి, వాని భూమి ఇంకోకరికి రాసి, మళ్లీ రైతులను కోర్టుల చుట్టు తిప్పే పరిస్థితి వస్తుంది. మీ మీద వీఆర్వో, గిర్దావర్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ సెక్రటరీ, సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేవారు. వీరిలో ఒకరికి కోపమొచ్చినా రైతు భూమి ఆగమయ్యేది. కానీ ఇవాళ ఆ అధికారం తీసేసి రైతులకే అధికారం ఇచ్చాం. మీ బొటన వేలి ప్రమేయం లేకుండా.. భూమి ఇతరులకు పోయే అవకాశం లేదు. మీ భూమి హక్కులు మీ బొటనవేలితోనే మారుతాయి. ఈ సిగ్గుమాలిన కాంగ్రెస్ మాటలు నమ్మకండి.. ఇవాళ ధరణి పుణ్యం వల్ల పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదం వచ్చి నెత్తిన పడుతది. మళ్లీ కథ మొదటికి వస్తది.. చాలా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అనేక రంగాల్లో.. మనం నంబర్‌వన్‌గా ఉన్నాం అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

2035 నాటికి స్పేస్ స్టేషన్.. 2040 నాటికి చంద్రుడిపైకి భారత తొలి అస్ట్రోనాట్ -మోడీ..

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:గగన్‌యాన్ మిషన్ సన్నాహాలకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. మిషన్ సన్నద్ధతను అంచనా వేయడానికి ఈ సమావేశం నిర్వహించారు. ఉన్నత స్థాయి సమావేశంలో ఇస్రో శాస్త్రవేత్తలు సమగ్ర నివేదికను ప్రధానికి అందించారు. ఇందులో మిషన్‌కు సంబంధించిన అనేక ముఖ్యమైన సమాచారం ఉంది. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, 2040 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడిని పంపాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఇస్రో శాస్త్రవేత్తలను ప్రధాని మోడీ కోరినట్లు సమావేశానికి సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఈ నెల 21న జరగనున్న గగన్‌యాన్ మిషన్, క్రూ ఎస్కేప్ సిస్టమ్ టెస్ట్ వెహికల్ తొలి విమాన సన్నాహాలను సమీక్షించేం దుకు జరిగిన సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు.

ఈ సమావేశంలో, ప్రధాని మోడీ దేశ అంతరిక్ష యాత్రలను వివరించారు. వీనస్ ఆర్బిటర్ మిషన్, మార్స్ ల్యాండర్‌తో సహా అంతర్ గ్రహ మిషన్ల కోసం కృషి చేయాలని శాస్త్రవేత్తలను కోరారు. చంద్రయాన్-3, ఆదిత్య ఒ1 మిషన్‌లతో సహా ఇటీవలి భారతీయ అంతరిక్ష కార్యక్రమాల విజయాన్ని పురస్కరించుకుని, భారతదేశం ఇప్పుడు కొత్త, ప్రతిష్టాత్మకమైన లక్ష్యాలను లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధాన మంత్రి శాస్త్రవేత్తలను కోరారు. భారతదేశ సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, అంతరిక్ష పరిశోధనలో కొత్త శిఖరాలను అందుకోవడానికి దేశ నిబద్ధతను ప్రధాని మోడీ ధృవీకరించారు.ప్రధానమంత్రి దార్శనికతను దృష్టిలో ఉంచుకుని, ఇస్రో త్వరలో తొలి భారతీయుడిని చంద్రుడిపైకి పంపేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించనుంది. దీని కోసం, చంద్రయాన్ మిషన్ల మొత్తం శ్రేణి ఉంటుంది, అలాగే కొత్త తరం లాంచ్ వెహికల్ (ఔఉఒఒ) అభివృద్ధిపై కసరత్తు జరుగుతోంది. దీనితో పాటు, కొత్త లాంచ్ ప్యాడ్ కూడా నిర్మించనున్నారు. మానవ-కేంద్రీకృత ప్రయోగశాలలతో సంబంధిత సాంకేతికతలు అభివృద్ధి చేయనున్నారు.

ఆరు అడుగుల బుల్లెట్ హరీశ్‌రావు.. ప్రశంసల జల్లు కురిపించిన సీఎం కేసీఆర్

సిద్దిపేట, అక్టోబర్ 17: రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావుపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆరు అడుగుల బుల్లెట్ హరీశ్‌రావు.. నేను ఊహించిన దానికంటే ఎన్నో రెట్లు, బ్రహ్మాండంగా సిద్దిపేటను అభివృద్ధి చేశారని కొనియాడారు. ఇక సిద్దిపేటకు అన్ని వచ్చాయ్.. ఒక గాలి మోటార్ రావాల్సి ఉందని కేసీఆర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

సిద్దిపేటకు ఏం జరిగిందో నేను చెప్తే బాగుండదు. నేను హరీశ్‌రావును పొగిడినట్టు అయితది. ఒకటే మాటకు నూరు అర్థాలు తీసుకోవాలి అని కేసీఆర్ సూచించారు. నేను కరీంనగర్ ఎంపీగా గెలిచాను.. తెలంగాణ కోసం ఢిల్లీకి పోయి పని చేయాలి. రాష్ట్రాన్ని విడిచిపెట్టి పోవాలి. నా కన్న ఊరిని, నన్ను పెంచిన మిమ్మల్ని అందర్నీ విడిచి పెట్టిపోవాలి. అక్కడ కరీంనగర్ రోడ్డులో ఓ హాల్‌లో మీటింగ్ పెట్టుకున్నాం. ఓ దిక్కు నేను ఏడ్స.. ఇంకో దిక్కు హాల్ మొత్తం ఏడ్స.. అందరం కూడా ఓ పది నిమిషాలు ఏడ్సినం అని కేసీఆర్ తెలిపారు.

:ఆ తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో నేను తీసుకొచ్చి ఓ ఆరు అడుగుల బుల్లెట్ హరీశ్‌ను మీకు అప్పగిస్తే, బ్రహ్మాండంగా నేను ఊహించిన దాని కంటే ఎన్నో రెట్లు బ్రహ్మాండంగా పని చేసి నా మాటను నిలబెట్టాడు. మీ గౌరవాన్ని కాపాడాడు అని ప్రశంసల వర్షం కురిపించారు. హరీశ్ రావు మాద మన ఎమ్మెల్యేల్లో, మంత్రుల్లో ఒక జోక్ ఉంది. జోక్ ఏందంటే.. హరీశ్ అటు తిరుగుతడు.. ఇటు తిరుగతడు.. ఎక్కడన్నా ఓ తట్టెడు పెండ కనబడితే తీసుకుపోయి సిద్దిపేటలో వేసుకుంటడు అని చెబుతారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చేద్దాం..ఎన్నికల పాటను విడుదల చేసిన మంత్రి హరీష్

గజ్వేల్ అక్టోబర్ 17: రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కొండపాక వైస్ ఎంపీపీ దేవి రవీందర్,మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి లు రూపొందించిన 2023 ఎన్నికల పాటల సీడీని మంగళవారం సిద్దిపేట లో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో కేసీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించడం కోసం అందరూ కలిసికట్టుగా ఉండి కృషి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు ప్రతి గడపకు తెలపాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా అధికార ప్రతినిధి పండరి రవీందర్ రావు, ములుగు ఆత్మ కమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వలింగ సంపర్కుల వివాహాన్ని ప్రాథమికంగా గుర్తించలేము

-సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు

న్యూఢిల్లీ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: స్వలింగ సంపర్కుల వివాహాన్ని ప్రాథమికంగా గుర్తించలేమని సీజే చంద్రచూడ్ తెలిపారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ తీర్పును వెలువరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ధర్మాసనంలో చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ సంజయ్ కిషణ్ కౌల్, ఎస్ రవీంద్ర భట్, హిమా కోహ్లీ, పీఎస్ నర్సింహా ఉన్నారు. సీజే చంద్రచూడ్ ఇవాళ కోర్టులో తీర్పును చదివారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కౌల్, జస్టిస్ భట్, జస్టిస్ పీఎస్ నర్సింహాతో పాటు తాను కూడా తీర్పును వెలువరించనున్నట్లు చెప్పారు. హోమోసెక్స్ లేదా విచిత్ర వైఖరి కేవలం పట్టణ విధానం కాదు అని, సమాజంలో అది కేవలం ఉన్నత వర్గాలకు చెందినది మాత్రమే కాదు అని సీజే అన్నారు. స్వలింగ వివాహాలపై కోర్టు చట్టాన్ని రూపొందించలేదన్నారు. పెళ్లి అనేది స్థిరమైన, మార్పులేని వ్యవస్థ అన్న భావన కరెక్టు కాదు అని, ఒకవేళ ప్రత్యేక మ్యారేజ్ చట్టాన్ని కొట్టివేస్తే, అప్పుడు దేశం స్వాతంత్ర్యానికి కంటే ముందు రోజుల్లోకి వెళ్తుందన్నారు. కేవలం పార్లమెంట్ ద్వారానే స్పెషల్ మ్యారేజ్ యాక్టులో మార్పులు చేయాలని సీజే సూచించారు. శాసన వ్యవహారాల్లోకి కోర్టు జోక్యం చేసుకోదు అని చంద్రచూడ్ తెలిపారు.లైంగిక ప్రవృత్తి ఆధారంగా వివక్ష ప్రదర్శించడం సరికాదు అని సీజే అన్నారు. పెళ్లి చేసుకున్న ఆడ-మగ జంట మాత్రమే పిల్లలకు స్థిరత్వాన్ని ఇవ్వగలదన్న ఆధారాలు ఎక్కడా లేవన్నారు. స్త్రీ-పురుష జంటలకు కల్పించే సేవల్ని .. స్వలింగ సంపర్కులకు ఇవ్వకపోవడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందని సీజే అన్నారు. దత్తత హక్కులకు ఎల్జీబీటీ జంటలకు కల్పించకపోవడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించినట్లు అవుతుందని సీజే తెలిపారు. లైంగిక ప్రవృత్తి ఆధారంగా స్వలింగ జంటల పట్ల వివక్ష చూపడం కరెక్టు కాదు అని, ఆయా వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సీజే తన తీర్పులో పేర్కొన్నారు.

ఈ నేలలో పుష్కలంగా సాగునీళ్లు : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి.. మల్లన్నసాగర్‌ను నింపి, కూడవెల్లి వాగు ద్వారా మన బీళ్లకు మళ్లుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నెత్తరు బారిన ఈ నేలలో నీళ్లు పారుతున్నాయి. కన్నీళ్లు కారిన ఈ నేలలో సాగు తాగునీరు పుష్కలంగా వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.సిరిసిల్ల నియోజకవర్గంలో కలలో కూడా ఊహించని సంక్షేమం, అభివృద్ధి జరిగిందని కేటీఆర్ తెలిపారు. అంతే కాదు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభివృద్ధి జరుగుతోంది. మన కండ్ల ముందు కనబడుతుంది. అప్పర్ మానేరు మత్తడి దుంకుతున్నది అంటే దానికి కారణం కేసీఆర్. సిరిసిల్ల నేతన్నల జీవితాలు, బతుకులు మారాయి. ఇది నేతల, చేతల, చేనేతల ప్రభుత్వం. సిరిసిల్ల ఇవాళ కలలో ఊహించని విధంగా జిల్లా అయింది. 90 కిలోమీటర్ల పోయే బాధ తప్పింది. మన సిరిసిల్లలోనే కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులందరూ కొలువుదీరారు. ఇవాళ జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఇంజినీరింగ్ కాలేజీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీతో పాటు అన్ని విద్యాసంస్థలు ఇచ్చారు. కేజీ టు పీజీ విద్యను కూడా ఇక్కడే మొదటిసారిగా ప్రారంభించారని కేటీఆర్ తెలిపారు.

జిల్లాలో ఆరున్నర మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి. ఐఏఎస్ అధికారుల శిక్షణలో సిరిసిల్ల గురించి చర్చ జరుగుతుంది. సిరిసిల్లకు అడగకుండానే అన్ని ఇచ్చారు. మా ఆడబిడ్డల ఆధారాభిమానంతో, అన్నదమ్ముళ్ల ఆశీర్వాదంతో తప్పకుండా మళ్లీ గులాబీ జెండా ఎగురవేస్తాం. మీ నాయకత్వానికి మళ్లీ సిరిసిల్ల జై కొడుతుంది. హ్యాట్రిక్ సీఎం కోసం సిరిసిల్ల ప్రజలు ఆశీర్వాదం ఇస్తారు. మీ ప్రేమ, ఆశీర్వాదం భవిష్యత్‌లో కూడా ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

ఆహ్వానము

భవాని సాహిత్య వేదిక, సీతారాంపూర్, కరీంనగర్.

డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారి "ఆకాశమంత" కవితా సంపుటి మరియు సంపాదకత్వంలో వెలువడిన "వజ్రభారతికి గేయహారతి" గేయ సంకలనం

రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ

తేది: 19.10.2023 గురువారం ఉ॥ 9.30 గంటలకు

వేదిక: వాగీశ్వరి డిగ్రీ కళాశాల, గీతాభవన్ ప్రక్కన, కరీంనగర్.

సభాధ్యక్షులు: డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారు, అధ్యక్షులు, భవాని సాహిత్య వేదిక

ముఖ్య అతిథులు: శ్రీ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, అదనపు పాలనాధికారి, పెద్దపల్లి; డా॥ వడ్డేపల్లి కృష్ణ గారు, సినిమా, టీవీ. రచయిత, డైరెక్టర్

విశిష్ట అతిథులు: శ్రీ పారుపల్లి కోదండ రామయ్య గారు, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ ఎలక్ట్రికల్; శ్రీ పాణ్యం దత్తశర్మ గారు, విశ్రాంత ప్రధానాచార్యులు, కవి, రచయిత, కాలమిస్ట్

సమీక్షకులు: శ్రీ లేదాళ్ళ రాజేశ్వరరావు గారు, కవి, రచయిత, ఉపాధ్యాయులు; శ్రీమతి కాసనగొట్టు స్వప్న కృష్ణ గారు, గజల్ రచయిత్రి, ఉపాధ్యాయులు

ఆహ్వానించువారు: శ్రీమతి నీలగిరి అనిత గారు, కవయిత్రి

చదువులతో సంస్కారాలను నేర్పుతున్నామా?!

విలువలు లేని విద్య సువాసన లేని మల్లె లాంటిది. విలువలే వ్యక్తిత్వ వికాస వెలుగులు. విద్యతో బుద్ధి తోడవ్వాలి. చదువుతో సంస్కారం జత కట్టాలి. ఎన్ని యూనివర్సిటీల పట్టాలు చేతులో ఉన్నప్పటికీ సంస్కార విలువలు తోడవకపోతే ఆ డిగ్రీలు నిరర్థకం. చదువులేక పోయినా సంస్కారంతో పేరు ప్రఖ్యాతులు వస్తాయి. ఉన్నత చదువులు ఉండి కూడా విలువలు కొరవడితే తగిన గుర్తింపు, గౌరవం దక్కవు. వ్యక్తులకు మానవీయ విలువలే శాశ్వత ఆకర్షణీయ ఆభరణాలు అవుతాయి. నేటి విద్యా విధానంలో ర్యాంకులకు ఇచ్చిన ప్రాధాన్యం విలువలు నేర్పడానికి ఇవ్వకపోవడం సోచనీయం. విద్యతో బుద్ధి, చదువుతో సంస్కారాలను నేర్పించే పాఠ్య ప్రణాళికలు రావాలని నిపుణులు సూచిస్తున్నారు.

విలువలతో కూడిన విద్యలో ముఖ్య భాగాలు:

ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విలువలతో కూడిన విద్యలో ముఖ్య భాగాలుగా ఆశావహ దృక్పథాన్ని పెంపొందించడం, సమాజంతో సమన్వయ భావనలతో మమేకం కావడం, జీవితానికి సరైన లక్ష్యాలను నిర్ణయించుకోవడం, నిలకడగా ఎదగడం, సక్రమమైన ఆలోచనా విధానాలను అలవర్చుకోవడం, విలువలతో కూడిన మానవ సంబంధాలను నిర్మించుకోవడం, సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవడం, ఆధునిక సమాజ పోల్‌ను అర్థం చేసుకుంటూ ముందడుగు వేయడం లాంటి అంశాలను గుర్తించారు. విలువలతో కూడిన విద్యలో వ్యక్తిత్వ వికాసం, నైతిక అభివృద్ధి, మతపరమైన విద్య, ఆధ్యాత్మిక అభివృద్ధి, పౌరల కనీస భాధ్యతలు, గుణ సంపన్నతలు, సామాజిక అభివృద్ధి, సాంస్కృతిక వికాసం లాంటి పాఠ్యాంశాలు ఉండాలి. మనం బోధించే విద్యలో భాధ్యతాయుత సమన్వయ పౌరసత్వం, నైపుణ్య – వృత్తిపరమైన శిక్షణ, ప్రజాస్వామ్యబద్ధ సదాలోచనలు, జాతీయ సమైక్యత పెంపొందించే బోధనలు, సమాజ భిన్నత్వాన్ని స్వీకరించడం, వ్యక్తిగత గౌరవాన్ని కాపాడడం లాంటి అంశాలు పాఠ్యాంశాల్లో బోధించేలా జాగ్రత్త పడాలి.

జాతీయ పాఠశాల విద్య ప్రణాళిక–2023:

జాతీయ పాఠశాల విద్య పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్‌వర్క్–2023 (నేషనల్ కర్రికులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్–2023) నిర్ణయం ప్రకారం పాఠశాల విద్యా బోధనలో ఐదు లక్ష్యాలను పేర్కొన్నారు. హేతుబద్ధమైన స్వతంత్ర ఆలోచనలు, ఆరోగ్యంతో కూడిన క్షేమం, ప్రజాస్వామ్య సమాజ భాగస్వామ్యం, ఆర్థిక భాగస్వామ్యం, సాంస్కృతిక భాగస్వామ్యం అనబడే లక్ష్యాలను నిర్ణయించారు. ఈ లక్ష్యాల ద్వారా విజ్ఞానం, సామర్థ్యం, విలువలు, స్వభావాలు లాంటివి విద్యార్థుల్లో అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయి. సహానుభూతి, సున్నితత్వం, నైతిక ప్రవర్తన, ఆత్మవిశ్వాసం లాంటి నైతిక విలువలతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, వైవిధ్య భరిత సమాజాన్ని అక్కున చేర్చుకోవడం, సోదరభావాన్ని పెంపొందించడం, సామాజిక భాధ్యతలను భుజాన వేసుకోవడం లాంటి ప్రజాస్వామ్య విలువలు కూడా విద్యార్థుల్లో అలవడేందుకు నూతన పాఠ్య ప్రణాళికలు ఉపకరిస్తాయి. వీటికి తోడుగా జ్ఞానం–సత్యం, శాస్త్రీయ దృక్పథం లాంటి అంశాలు కూడా పాఠాలుగాబోధించబడతాయి.

విలువలు బోధించని విద్య అనర్థదాయకం:

మానవీయ విలువలను అనుభవపూర్వకంగా, విభిన్న పరిస్థితులను పరిశీలించుట ద్వారా నేర్చుకునే అవకాశాలు కూడా ఉంటాయి. ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సహకార ధోరణి, సోదరభావాలు అనబడే ఆదర్శాలను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో సాధించారని నిర్ధేషించబడింది. పాఠశాల సంప్రదాయాలు, వాతావరణం, తరగతి గది ప్రక్రియలు కూడా విలువలను అందించడంలో దోహదపడతాయని మరువరాదు. తరుచుగా పలు అంశాలపై ప్రజాస్వామ్యయుత చర్చలతో హేతుబద్ధమైన ఆలోచనలు, సున్నితత్వ స్వభావాలు పెరుగుతాయి. పాఠశాల ప్రాంగణాల్లో క్రీడలతో పట్టుదల, నిజాయితీ, ఓటమిని అంగీకరించడం, గెలుపును ఆస్వాదించడం, ఓర్పు–సహనం, ధైర్యం, క్రీడాస్ఫూర్తి లాంటివి అలవడతాయని మరువరాదు. సాంఘీక శాస్త్రం, వైజ్ఞానికశాస్త్రం, గణితశాస్త్ర చదువులతో జ్ఞానసంబంధ విలువలు పెరుగుతాయి. సామాజికశాస్త్ర అధ్యయనంతో హక్కులు, భాధ్యతలు, భాష, సహానుభూతి లాంటి విలువలు అలవడతాయి. ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీలు, ప్రధానోపాధ్యాయులు, తల్లితండ్రులు, పౌర సమాజం పాటించే విలువలుడనే విద్యార్థులు ప్రత్యక్షంగా, పరోక్షంగా నేర్చుకుంటారని మరువరాదు.

విలువలతో కూడిన విద్య జాతి ప్రశాంత జీవన విధానాలకు పునాదులుగా పని చేస్తుంది. విలువలు కొరవడిన డిగ్రీలు కాగితాలు మాత్రమే. అంతర్‌సౌందర్యాన్ని పెంపొందించే విద్య మాత్రమే సుఖ సంతోషాల సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. కత్తికి, కలానికి ఉన్న పదునును అర్థం చేసుకునే విలువలతో కూడిన విద్య తక్షణావసరం అని నిపుణులు వివరిస్తున్నారు. సంపద సుఖాన్ని ఇస్తే, విలువలతో జీవన విధానం ఆనందాన్ని అందిస్తుంది. నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న శాస్త్రసాంకేతిక విద్యతో పాటు విలువలను జోడిస్తేనే ప్రపంచ మానవాళి సుఖసణతోషాల కోవెలలో జీవించగలుగుతుంది.

మన నూతన విద్యా విధానం–2020, జాతీయ పాఠశాల విద్యా ప్రణాళిక ఫ్రేమ్‌వర్క్–2023 వేదికలుగా రేపటి సమాజ నిర్మాణంలో నేటి చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించే కృషిలో మనందరం భాగస్వామ్యం తీసుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

మెదక్‌లో కాంగ్రెస్‌కు షాక్..ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మెదక్, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి):ఎన్నికల్లో అవకాశవాదులకు అవకాశం ఇవ్వకుండా, ఆడబిడ్డగా ఆదరించి మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో హవేలి ఘన్‌పూర్ మండల పరిధిలోని ముత్తాయిపల్లి, నాగారం చిన్న శంకరంపేట మండల పరిధిలోని అంబాజీపేట గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 300 మంది మెదక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన వారు నియోజకవర్గ అభివృద్ధికి గాలికి వదిలేశారని ఆరోపించారు. 13 ఏళ్ల పాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకోకుండా ఎన్నికలు రాగానే కొడుకును తీసుకవస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ స్థితిగతులు తెలవని వారికి ఓటు వేస్తే నష్టపోతామన్నారు. అభివృద్ధిపాటు ప్రజా సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందన్నారు.

ఇతర పార్టీలో నుంచి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, కొత్త, పాత అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని కోరారు. ః

కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో రామప్ప వేదికగా.. రాహుల్‌గాంధీ ప్రకటించాలి : బడే నాగజ్యోతి

ములుగు ,అక్టోబర్ 17: (నేటినిజం ప్రతినిధి)కొాళా సంక్షేమం శూన్యమని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి(ఃజీటవ ఔజీణజీతీఎనీబ్ఫతి)అన్నారు. మంగళవారం ములుగులో రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

మహిళా డిక్లరేషన్ పేరుతో రేపు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో పర్యటించనున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ 50 ఏళ్ల వారి పాలనలో మహిళా సంక్షేమానికి చేసింది ఏమిటో రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో రూపొందించిన పోడు భూముల చట్టం కారణంగా రాష్ట్రంలో ఇప్పటికీ కొంత మంది పోడు హక్కు దారులకు పట్టాలు జారీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.

కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన 6 గ్యారెంటీలు వారు పరిపాలిస్తున్న ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అనేది రాహుల్ గాంధీ ప్రజలకు తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు.

నిరుపేదల మేనిఫెస్టోను ప్రజలందరికీ వివరించండి-విప్ బాల్క సుమన్

కరీంనగర్, అక్టోబర్ 17:తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు లబ్ధి చేకూర్చే మేనిఫెస్టో ప్రకటించారని, ప్రజలందరికీ మేనిఫెస్టో గురించి వివరించాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలియజేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బారాన యువజన నాయకులతో మాట్లాడారు. బారాస ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలందరికీ వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళకు మూడు వేల రూపాయల పింఛన్, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం, రాష్ట్రంలోని 93 లక్షల మందికి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం, ఆసరా పింఛన్లను ఐదు వేలకు పెంపు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల పెంపు, రైతుబంధు ఎకరానికి ఏడాదికి 16 వేలకు పెంచుతూ మేనిఫెస్టో విడుదల చేసిన అంశాలన్నింటిని గడపగడపకు తెలియ జేయాలన్నారు.

రాష్ట్రంలో మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగిరేలా ప్రతి గులాబీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉంటాయన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులను నింపారన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, 60 గ్యారంటీలు ఇచ్చినా చెయ్యికి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి బారాసతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్ రెడ్డి, ఉప్పు రాజ్ కుమార్, సూర శ్యామ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఏవియేషన్ సేఫ్టీ మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ని పటిష్టం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:అక్టోబర్ 10, 2023న గెజిట్‌లో అధికారికంగా తెలియజేయబడిన ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937కి సవరణ, వ్యాపారాన్ని సులభతరం చేయడంలో మరియు విమానయాన రంగంలో భద్రత మరియు భద్రతను నిర్ధారించడంలో కీలకమైన మార్పును సూచిస్తుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937కి సవరణతో ఏవియేషన్ రెగ్యులేషన్‌లో ఏవియేషన్ సేఫ్టీ మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు.

ఎయిర్‌క్రాఫ్ట్ నియమాలకు సవరణ, 1937 అనేది పరిశ్రమలోని వాటాదారులతో గణనీయమైన సంప్రదింపుల ఫలితంగా, ప్రస్తుత నియంత్రణ భద్రత మరియు భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి అవసరమైన సంస్కరణ చర్యలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సవరణలు భారతదేశ విమాన యాన నిబంధనలను అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఎఅయా) ప్రమాణాలు మరియు సిఫార్సు చేసిన పద్ధతులు (రాంఖీఖలు) మరియు అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులతో సమలేఖనం చేస్తాయి. ఈ సంస్కరణల్లో కొంత భాగం ఇప్పటికే 13.04.2023 తేదీ గెజిట్ నోటిఫికేషన్‌తో ఎయిర్‌క్రాఫ్ట్‌కు సవరణ (భవనం మరియు చెట్లు మొదలైన వాటి వల్ల ఏర్పడే అడ్డంకులను కూల్చివేయడం) నియమాలు, 1994 ద్వారా తెలియజేయబడింది.

ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937 యొక్క సవరణ యొక్క ముఖ్య ముఖ్యాంశాలలో ఒకటి రూల్ 39అ యొక్క సవరణ. ఈ సవరణ ప్రకారం, ఎయిర్‌లైన్ ట్రాన్స్‌పోర్ట్ పైలట్ లైసెన్స్ (ఎఖఒ) మరియు కమర్షియల్ పైలట్ లైసెన్స్ (అఖఒ) హోల్డర్‌లకు సంబంధించి లైసెన్స్‌ల చెల్లుబాటును ఐదేళ్ల నుండి పదేళ్లకు పెంచారు. ఈ మార్పు పైలట్‌లు మరియు ఆఉఅం వంటి విమానయాన అధికారులపై పరిపాలనా భారాన్ని తగ్గించి, మరింత క్రమబద్ధీకరించబడిన మరియు సమర్థవంతమైన లైసెన్సింగ్ ప్రక్రియను ప్రోత్సహిస్తుంది.

ఎయిర్‌క్రాఫ్ట్ నిబంధనలకు సవరణ, 1937, ఏరోడ్రోమ్ పరిసరాల్లో "ఫాల్స్ లైట్ల" ప్రదర్శనకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరిస్తూ రూల్ 66 కింద కీలక మార్పులను పరిచయం చేసింది. "కాంతి" అనే పదం లాంతరు లైట్లు, విష్ కైట్‌లు మరియు లేజర్ లైట్లను కలిగి ఉంటుందని ఈ నవీకరణ స్పష్టం చేస్తుంది. అలాంటి లైట్లను ప్రదర్శించే వారిపై ప్రభుత్వ అధికార పరిధిని ఏరోడ్రోమ్ చుట్టూ 5 కిలోమీటర్ల నుండి 5 నాటికల్ మైళ్ల వరకు పొడిగించారు. ఇంకా, విమానాల సురక్షిత నిర్వహణకు అంతరాయం కలిగించే లేదా ఆపరేటింగ్ సిబ్బందికి ప్రమాదాలను కలిగించే లైట్లను ప్రదర్శించే వ్యక్తులపై చర్య తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టంగా చెప్పబడింది. అలాంటి లైట్లు 24 గంటలపాటు వెలగకుండా ఉంటే, ఆ ప్రదేశంలోకి ప్రవేశించి వాటిని ఆర్పే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అదే సమయంలో, భారతీయ శిక్షాస్మృతి (ఎఖఅ) కింద చట్టపరమైన చర్య కోసం సంబంధిత పోలీసు స్టేషన్‌కు ఈ విషయం నివేదించబడుతుంది. గమనించిన కాంతి యొక్క మూలం గుర్తించబడనప్పుడు లేదా అది లొకేషన్‌లను మార్చినట్లయితే, విమానాశ్రయం లేదా ఎయిర్‌లైన్ ఆపరేటర్ సంఘటనను వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు నివేదించి, సంభావ్య క్రిమినల్ ప్రొసీడింగ్‌లను ప్రారంభించవలసి ఉంటుంది.అదనంగా, విదేశీ లైసెన్సుల ధృవీకరణ కోసం రూల్ 118 అనవసరమైనదిగా తీసివేయబడింది. ఈ మార్పు విమానయాన రంగం యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలతో నిబంధనలను సమలేఖనం చేయడాన్ని సూచిస్తుంది.

అదనంగా, షెడ్యూల్ ఎఎఎ కింద ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ లైసెన్స్ హోల్డర్‌ల కోసం నిరంతర యోగ్యతను నిర్ధారించేటప్పుడు రీసెన్సీ మరియు యోగ్యత అవసరాలను సరళీకృతం చేయడానికి ఒక నిబంధన జోడించబడింది. ఈ మార్పు పరిమిత కదలికలు లేదా వీక్షణ గంటలతో పరిస్థితులకు అనుగుణంగా పెరిగిన సౌలభ్యాన్ని అందిస్తుంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ లైసెన్స్ హోల్డర్లు అత్యవసర పరిస్థితులతో సహా కనీసం పది గంటల అనుకరణ వ్యాయామాలను పూర్తి చేయాలి. తదనంతరం, వారు ఈ వ్యాయామాలను ప్రారంభించిన తర్వాత వరుసగా పది రోజుల లోపు వారి సంబంధిత రేటింగ్ కోసం నైపుణ్యాన్ని అంచనా వేయాలి.

ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937కి చేసిన ఈ సవరణలు భారతదేశంలో విమానయాన రంగంలో విమానయాన భద్రత, భద్రత మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడం కోసం ఒక ముఖ్యమైన దశను సూచిస్తాయి. ఈ సంస్కరణలు ఏవియేషన్ పరిశ్రమ యొక్క వృద్ధి మరియు స్థిరత్వాన్ని మెరుగుపరుస్తాయి. ప్రపంచ విమానయాన ప్రమాణాలలో ముందంజలో ఉంది.

పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య విభాగం లక్ష్యాలను సాధించడానికి ఉత్సాహంతో ప్రత్యేక ప్రచారం 3.0

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (ఆఖఎఐ) స్వచ్ఛతను సంస్థాగతీకరించడానికి మరియు డిపార్ట్‌మెంట్‌లోని వివిధ పెండెన్సీలను సక్రమంగా మరియు దాని పరిపాలనా నియంత్రణలో ఉన్న 19 ఉప–సంస్థలను తగ్గించడానికి ప్రత్యేక ప్రచార 3.0ని అమలు చేస్తోంది. వివిధ వర్గాల కింద లక్ష్యాలను గుర్తించేందుకు 2023 సెప్టెంబర్ 15 నుండి 30 వరకు సన్నాహక దశతో ప్రచారం ప్రారంభమైంది.

ప్రత్యేక ప్రచారం యొక్క సన్నాహక దశలో, ప్రత్యేక ప్రచారం యొక్క సన్నాహక దశ 3.0కి అనుగుణంగా నిర్వహించబడిన వారపు సీనియర్ అధికారుల సమావేశంలో DPIIT కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ స్వచ్ఛతా హి సేవా ప్రచారం పురోగతిని సమీక్షించారు. సెక్రటరీ 26 సెప్టెంబర్ 2023న డిపార్ట్‌మెంట్ అధికారులు మరియు అధికారులకు స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞను నిర్వహించారు. అక్టోబర్ 02, 2023న, గాంధీ జయంతి సందర్భంగా, ఆఖఎఐ అధికారులు మరియు అధికారులు కార్యాలయానికి సమీపంలో ఉన్న ప్రాంతంలో శ్రమదాన్ కార్యక్రమాలు చేశారు. పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధి పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించడానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (SUP) వినియోగానికి వ్యతిరేకంగా ప్రమాణం చేయడమైనది మరియు పరిశుభ్రత కార్యకలాపాలలో వారి సహకారం కోసం సఫాయిమిత్రలను సత్కరించారు. ఈ కాలంలో మొత్తం 47 కార్యక్రమాలు నిర్వహించారు.అమలు దశ ప్రారంభం 02.10.2023తో, DPIIT ప్రజా ఫిర్యాదులు, పబ్లిక్ గ్రీవెన్స్ అప్పీల్స్, ఓఖ రిఫరెన్స్‌లు, రాష్ట్ర ప్రభుత్వ రిఫరెన్స్‌లు, ఇంటర్ మినిస్టీరియల్ రిఫరెన్స్, ఖటూ రిఫరెన్స్‌లు మరియు రూల్స్/ప్రోసీజర్‌లు మొదలైన వాటికి సంబంధించి గుర్తించబడిన పెండెన్సీలను లిక్విడేట్ చేయడం ప్రారంభించింది. భౌతిక ఫైళ్ళ నుండి రికార్డింగ్ / కలుపు తీయుట. అమలు దశ 31 అక్టోబర్ 2023 వరకు కొనసాగుతుంది మరియు ఈ దశలో, దృష్టిగుర్తించబడిన లక్ష్యాల గరిష్ట పరిసమాప్తిని సాధించడంలో ఉంటుంది. డిపార్ట్‌మెంట్ మరియు దాని 19 ఉప–సంస్థలు ప్రచారాన్ని విజయవంతం చేసేందుకు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి.

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో ప్రధాని

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ముందుగా గూగుల్ మరియు ఆల్ఫాబెట్ యొక్క అఖ శ్రీ సుందర్ పిచాయ్‌తో వాస్తవంగా ఇంటరాక్ట్ అయ్యారు.

ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి మరియు శ్రీ పిచాయ్ భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను విస్తరించడంలో పాలుపంచుకునే ఉనీనీణశ్రీవ ప్రణాళికపై చర్చించారు.

భారతదేశంలో క్రోమ్‌బుక్‌లను తయారు చేయడంలో హెచ్‌పితో గూగుల్ భాగస్వామ్యాన్ని ప్రధాని ప్రశంసించారు.

గూగుల్ యొక్క 100 భాషల చొరవను ప్రధాన మంత్రి అంగీకరించారు మరియు భారతీయ భాషలలో ంఎ సాధనాలను అందుబాటులో ఉంచే ప్రయత్నాలను ప్రోత్సహించారు. గుడ్ గవర్నెన్స్ కోసం ంఎ సాధనాలపై పని చేయమని అతను ఉనీనీణశ్రీవని ప్రోత్సహించాడు.

గాంధీనగర్‌లోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్–సిటీ (ఉఎఈ)లో తన గ్లోబల్ ఫిన్‌టెక్ కార్యకలాపాల కేంద్రాన్ని ప్రారంభించాలనే ఉనీనీణశ్రీవ ప్రణాళికలను ప్రధాన మంత్రి స్వాగతించారు.

ఉఖజీఎ మరియు ఋఖఎ యొక్క శక్తి మరియు రీచ్‌లను ఉపయోగించడం ద్వారా భారతదేశంలో ఆర్థిక చేరికను మెరుగుపరచడానికి ఉనీనీణశ్రీవ యొక్క ప్రణాళికల గురించి శ్రీ పిచాయ్ ప్రధాన మంత్రికి తెలియజేశారు. భారతదేశ అభివృద్ధి పథంలో దోహదపడేందుకు గూగుల్ నిబద్ధతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

డిసెంబరు 2023లో న్యూఢిల్లీలో భారతదేశం నిర్వహించనున్న ంఎ సమ్మిట్‌లో జరగబోయే గ్లోబల్ పార్టనర్‌షిప్‌కు సహకరించాల్సిందిగా గూగుల్‌ను ప్రధాని ఆహ్వానించారు.

శ్వేత చెరకు దినోత్సవాన్ని పాటించిన వైకల్యాలున్న వ్యక్తుల సాధికారత విభాగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:వైకల్యాలున్న వ్యక్తులకు ప్రాప్యత మరియు చేరికను ప్రోత్సహించడానికి మరియు అంధుల ప్రవర్తనా నియమాల గురించి ప్రజలకు అవగాహన పెంచడానికి ప్రపంచ తెల్ల చెరకు దినోత్సవాన్ని జరుపుకుంటారు. దృష్టి లోపం ఉన్నవారికి, తెల్ల చెరకు స్వాతంత్ర్యం మరియు చలనశీలతను సూచిస్తుంది మరియు ఇది ఇప్పుడు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మరియు విశ్వాసానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది దృష్టి లోపం ఉన్న వ్యక్తి స్వేచ్ఛగా తిరగడానికి మరియు రోజువారీ పనులను పూర్తి చేయడానికి సహాయపడుతుంది.

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వికలాంగుల సాధికారత విభాగం (DEPwD) దేశంలోని వికలాంగుల అభివృద్ధి అజెండాను చూసేందుకు నోడల్ విభాగం.

ప్రజలలో తెల్ల చెరకు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో, డిపార్ట్‌మెంట్ 30కి పైగా ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు ఎ వెబ్‌నార్లు, ఇంటర్వ్యూలు మరియు ర్యాలీ వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా దానితో అనుబంధించబడిన సంస్థల ద్వారా వైట్ కేన్ డేని నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఉదా., మాజీ IIT ప్రొఫెసర్ మరియు CRPF యొక్క మాజీ ఉద్యోగితో ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి, దీని తర్వాత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ పర్సన్స్ ఆఫ్ విజువల్ డిజేబిలిటీస్ ద్వారా ర్యాలీ నిర్వహించబడింది. అదేవిధంగా ఇతర నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లు, CRCలు మరియు ఇతర అనుబంధ సంస్థలు వైట్ కేన్ డేని పాటించాయి.

గుజరాత్‌లోని దీనదయాళ్ పోర్ట్ అథారిటీలో ట్యూనా టెక్రా డీప్ డ్రాఫ్ట్ టెర్మినల్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ (ఉ ఓఎమ్) 2023 మూడవ ఎడిషన్‌ను 17 అక్టోబర్ 2023న ఉదయం 10:30 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ముంబైలోని ఎంఎంఆర్‌డీఏ గ్రౌండ్స్ లో అక్టోబర్ 17 నుంచి 19 వరకు సమ్మిట్ జరగనుంది.

ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి భారత నగర నీలి ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాల బ్లూప్రింట్ 'అమృత్ కాల్ విజన్ 2047'ని ఆవిష్కరిస్తారు. బ్లూప్రింట్ పోర్ట్ సౌకర్యాలను మెరుగుపరచడం, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం మరియు అంతర్జాతీయ సహకారాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా వ్యూహాత్మక కార్యక్రమాలను వివరిస్తుంది. ఈ భవిష్యత్ ప్రణాళికకు అనుగుణంగా, భారతీయ సముద్ర నీలి ఆర్థిక వ్యవస్థ కోసం 'అమృత్ కాల్ విజన్ 2047'తో అనుసంధానించబడిన రూ. 23,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు మరియు పునాది రాయి వేస్తారు.

ప్రధాన మంత్రి ట్యూనా టెక్రా ఆల్-వెదర్ డీప్ డ్రాఫ్ట్ టెర్మినల్‌కు శంకుస్థాపన చేస్తారు, దీని కంటే ఎక్కువ వ్యయం రూ. గుజరాత్‌లోని దీనదయాళ్ పోర్ట్ అథారిటీ వద్ద 4,500 కోట్లు. ఈ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ గ్రీన్‌ఫీల్డ్ టెర్మినల్ ఖఖఖ మోడ్‌లో అభివృద్ధి చేయబడుతుంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా ఉద్భవించే అవకాశం ఉన్న ఈ టెర్మినల్, 18,000 ఇరవై అడుగుల సమానమైన యూనిట్లు (ఇఇజలు) దాటిన తర్వాతి తరం నౌకలను నిర్వహిస్తుంది మరియు భారతదేశం-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఎకనామిక్ కారిడార్ ద్వారా భారతీయ వాణిజ్యానికి గేట్‌వేగా పనిచేస్తుంది (ఎఇఇఇఅ). ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ప్రధాన మంత్రి 7 లక్షల కోట్ల కంటే ఎక్కువ విలువైన 300కు పైగా అవగాహన ఒప్పందాలు (ఎమ్ఓయులు) సముద్ర రంగం లో ప్రపంచ మరియు జాతీయ భాగస్వామ్యం కోసం అంకితం చేస్తారు.

ఈ సమ్మిట్ దేశంలోనే అతిపెద్ద మారిటైమ్ ఈవెంట్. ఇది యూరప్, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆసియా (మధ్య ఆసియా, మధ్యప్రాచ్యం మరియు ఃఎటూఇఅ ప్రాంతంతో సహా) దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంత్రుల భాగస్వామ్యాన్ని చూస్తుంది. సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ సీఈఓలు, వ్యాపార నాయకులు, పెట్టుబడిదారులు, అధికారులు మరియు ఇతర వాటాదారులు కూడా హాజరవుతారు. ఇంకా, అనేక భారతీయ రాష్ట్రాలు కూడా మంత్రులు మరియు ఇతర ప్రముఖులచే సమ్మిట్‌లో ప్రాతినిధ్యం వహిస్తాయి.

మూడు రోజుల సమ్మిట్ భవిష్యత్తులో నౌకాశ్రయాలతో సహా సముద్ర రంగం యొక్క కీలక సమస్యలను చర్చిస్తుంది మరియు చర్చిస్తుంది; డీకార్బొనైజేషన్; తీరప్రాంత షిప్పింగ్ ఉ లోతట్టు నీటి రవాణా; నౌకానిర్మాణం; మరమ్మత్తు మరియు రీసైక్లింగ్; ఆర్థిక, బీమా ఉ మధ్యవర్తిత్వం; సముద్ర సమూహాలు; ఆవిష్కరణ ఉ సాంకేతికత; సముద్ర భద్రత మరియు భద్రత; మరియు సముద్ర పర్యాటకం, ఇతరులలో. దేశంలోని సముద్ర రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు కూడా ఈ సదస్సు అద్భుతమైన వేదికను అందిస్తుంది.

2016లో ముంబైలో తొలి మారిటైమ్ ఇండియా సమ్మిట్ జరిగింది. రెండవ మారిటైమ్ సమ్మిట్ వాస్తవంగా 2021లో జరిగింది.

వార్డు సచివాలయానికో వైద్య శిబిరం.. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల క్యాంపులు

అమరావతి, అక్టోబర్ 17: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వార్డు సచివాలయం పరిధిలో కూడా ఒక వైద్య శిబిరాన్ని నిర్వహించాలని సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని, ఆ మేరకు సోమవారం నుంచి అన్ని వార్డు సచివాలయాల పరిధిలో వైద్యశిబిరాలు ప్రారంభమయ్యాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. విశాఖ జిల్లా, భీమిలి నియోజకవర్గం, బాకన్నపాలెంలో నిర్వహించిన వైద్య శిబిరానికి మంత్రి విడదల రజిని హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10,574 వైద్య శిబిరాలను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద నిర్వహించాలని తొలుత భావించామని, అయితే ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీచేశారని పేర్కొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఒకటి కాకుండా, ప్రతి వార్డు సచివాలయ పరిధిలో ఒక వైద్య శిబిరాన్ని నిర్వహించేలా జగనన్న ఆదేశించారని చెప్పారు. సోమవారం నుంచే ఆ మేరకు శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వేల వరకు వైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ నెల 13 వ తేదీలోపు ఈ కార్యక్రమం ద్వారా ఏకంగా రాష్ట్ర వ్యాప్తంగా 23.78లక్షల ఓపీ సేవలు నమోదయ్యాయని వెల్లడించారు.

తొలి 14 రోజుల్లో 6334 వైద్య శిబిరాలు నిర్వహించామని వెల్లడించారు. వీరిలో 52,666 మందికి మెరుగైన వైద్యం అవసరమని గుర్తించామని, వీరిని పెద్ద ఆస్పత్రుల్లో చేర్పించి ఉచితంగా వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. వీరు ఆరోగ్యం మెరుగయ్యి ఆనందంగా ఉన్నప్పుడే వీరి కేసును ఆన్‌లైన్ లో సిబ్బంది తొలిగిస్తారని వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులు పాల్గొని సేవలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. వచ్చిన రోగులకు ఉచితంగా కన్సల్టేషన్‌తో పాటు మందులు, టెస్టులు అందిస్తున్నామని చెప్పారు. గతంలో కేవలం 1059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందేవని, ఇప్పుడు మాత్రం 3257 రకాల చికిత్సలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.

నేషనల్ కన్స్యూమర్ అండ్ డిస్ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్‌లో రెండు ఖాళీల భర్తీకి వినియోగదారుల వ్యవహారాల శాఖ దరఖాస్తులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వినియోగదారుల వ్యవహారాల విభాగం జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో సభ్యుల పోస్టుల కోసం ఇప్పటికే ఉన్న రెండు ఖాళీలను భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానించింది, ఇది వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం ఏర్పాటు చేయబడిన అప్పీలేట్ అథారిటీ. వినియోగదారుల రక్షణ చట్టం కింద వివిధ అప్పీళ్లను వినండి. కమిషన్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది

వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆన్‌లైన్ మోడ్ ద్వారా మాత్రమే దరఖాస్తును ఆహ్వానించింది.

అభ్యర్థి నియామకానికి సంబంధించిన అర్హతలు, అర్హతలు, జీతం మరియు ఇతర నిబంధనలు మరియు షరతులు ట్రిబ్యునల్ సంస్కరణల చట్టం మరియు ట్రిబ్యునల్ (సేవా నిబంధనలు) రూల్స్, 2021లోని నిబంధనల ద్వారా నిర్వహించబడతాయి.

ట్రిబ్యునల్ సంస్కరణల చట్టం 2021 కింద ఏర్పాటైన సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీ, ఈ పోస్టులకు నియామకం కోసం పేర్లను సిఫారసు చేయడం కోసం అభ్యర్థుల అర్హత మరియు అనుభవానికి తగిన వెయిటేజీని ఇవ్వడం ద్వారా దరఖాస్తులను పరిశీలిస్తుంది. వ్యక్తిగత పరస్పర చర్యను నిర్వహించడం. అర్హత, అనుభవం మరియు వ్యక్తిగత పరస్పర చర్యల ఆధారంగా కమిటీ చేసిన అభ్యర్థుల మొత్తం మూల్యాంకనం ఆధారంగా తుది ఎంపిక చేయబడుతుంది.

ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం, 2021, ట్రిబ్యునల్స్ (సేవా నిబంధనలు) నియమాలు, 2021 మరియు వినియోగదారుల రక్షణ (వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్లు) నియమాలు కూడా సిద్ధంగా ఉన్న సూచన కోసం మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ [illegible] లో ఉంచబడ్డాయి.

అర్హులైన మరియు సిద్ధంగా ఉన్న అధికారుల దరఖాస్తులు 29 నవంబర్, 2023లోపు జఖీఉ: తీజీజనీనతీజీప్రజీనితీజీజనీ.ణనీల.తిని/ నిఇటతీఇ ద్వారా ఆన్‌లైన్‌లో అభ్యర్థించబడతాయి. వర్తించే చోట, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు కాపీని సరైన మార్గంలో సూచించిన పత్రాలతో పాటు అండర్ సెక్రటరీకి (అఖజ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్, రూమ్ నం. 466-ం, కృషి భవన్, న్యూఢిల్లీ 29 నవంబర్ 2023 నాటికి.

ప్రజా ఫిర్యాదులను సమర్థవంతంగా నిర్వహించడంపై దృష్టి సారించిన తపాలా శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:పోస్ట్ డిపార్ట్‌మెంట్ 2 అక్టోబర్ 2023 నుండి భారత ప్రభుత్వం యొక్క స్వచ్ఛత మరియు ప్రత్యేక ప్రచారం 3.0ని అమలు చేస్తోంది. ప్రత్యేక ప్రచారం 3.0 అనేది విస్తృత-ఆధారిత సుపరిపాలన చొరవ, ప్రజా ఫిర్యాదులను సమర్థవంతంగా నిర్వహించడం, పార్లమెంటు సభ్యుల సూచనలు, అనుసరించడం. పార్లమెంటరీ హామీలు, అన్ని కార్యాలయాల వద్ద ప్రత్యేక ప్రచారం ద్వారా కార్యాలయ పరిశుభ్రతను నిర్ధారించడం, స్క్రాప్ పారవేయడం మరియు ఫైల్ కలుపు తొలగింపును సమర్థవంతంగా నిర్వహించడం, స్థలాన్ని ఖాళీ చేయడం మరియు పౌరులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం ఇతర కార్యక్రమాలు మరియు ఆవిష్కరణలతో పాటు వాటిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం.

ఇప్పటి వరకు ప్రత్యేక ప్రచారం 3.0 తపాలా శాఖ జాతీయ నెట్‌వర్క్‌లో ప్రోత్సాహకరమైన ఫలితాలను అందించింది:

దాదాపు 75,000 స్థానాల్లో పరిశుభ్రత ప్రచారాలు నిర్వహించబడ్డాయి, గ్రామీణ పోస్టాఫీసులను కూడా కవర్ చేస్తూ ఈ సంవత్సరం డిపార్ట్‌మెంట్ కట్టుబడి ఉంది.

పైన పేర్కొన్న లక్ష్యాలతో పాటు, అట్టడుగు స్థాయిలో ఉన్న ఇండియా పోస్ట్ యొక్క ప్రజల దృష్టి కేంద్రీకరించిన పాత్రకు అనుగుణంగా ప్రచారం అనేక మంచి పద్ధతులు మరియు మానవీయ కార్యక్రమాలను అన్‌లాక్ చేసింది. మంచి పద్ధతులలో, స్వచ్ఛత మరియు చెత్త రహిత భారత్‌పై దృష్టి సారించి దేశవ్యాప్తంగా నఫాయి మిత్రల నన్మానాన్ని డిపార్ట్‌మెంట్ హృదయపూర్వకంగా తీసుకుంది. ప్రతి పోస్టాఫీసు చుట్టూ ఉన్న ఈ స్వచ్ఛతా యోధులకు సామాజిక మరియు ఆర్థిక భద్రతను విస్తరించేందుకు డిపార్ట్‌మెంట్ ఇతర వాటాదారులతో కూడా సమన్వయం చేస్తోంది.

ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ డివిజన్ నుండి మరొక ప్రత్యేక కార్యక్రమం వచ్చింది, ఇక్కడ పాత దుస్తుల నుండి క్యారీ బ్యాగ్‌లను కుట్టాలనే ప్రచారం ప్రారంభించబడింది, ప్రజలను వారి పాత వస్త్రాలను తిరిగి తయారు చేయడానికి మరియు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రోత్సహిస్తుంది. తమిళనాడులో, చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు స్వచ్ఛతా అవగాహన నినాదాలతో కూడిన క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్రముఖ పోస్టాఫీసులలో వాల్ ఆర్ట్స్ మరియు ఇతర కార్యక్రమాలతో, పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడానికి మరియు స్వచ్ఛమైన భారతదేశానికి సామాజిక నిబద్ధతను పెంపొందించడానికి తపాలా శాఖ అన్ని మూలలను మారుస్తుంది.

అదే సమయంలో, ఇది కస్టమర్‌లకు సేవ యొక్క సానుకూల వాతావరణం మరియు పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులకు సంతోషకరమైన కార్యాలయానికి బలమైన ప్రాధాన్యతనిస్తుంది.

ఇటువంటి అనేక కార్యక్రమాలలో, ఢిల్లీలోని రోహిణి సెక్టార్ 15లో వినియోగదారుల కోసం లైబ్రరీలు స్థాపించబడ్డాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని డెహ్రాడివిజన్‌లో మరియు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ డివిజనల్ ఆఫీస్‌లో లైబ్రరీలు ఇప్పటికే స్థాపించబడ్డాయి మరియు మరికొన్ని వివిధ సర్కిళ్లలో పురోగతిలో ఉన్నాయి. ఉద్యోగుల ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరచడానికి యోగా మరియు రిక్రియేషన్ క్లబ్‌ల వంటి వినూత్న క్లబ్‌లు సృష్టించబడ్డాయి. మహిళా ఉద్యోగులు, పిల్లలు మరియు సీనియర్ సిటిజన్‌ల కోసం సౌకర్యాలను సృష్టించడంలోనూ యాక్సెంట్ ఉంది.

స్వచ్ఛత మరియు సుపరిపాలన యొక్క ప్రాథమిక అంశాలను కవర్ చేసిన తర్వాత, డిపార్ట్‌మెంట్ ఇప్పుడు అధిక విజిబిలిటీ సైట్‌లు మరియు ప్రత్యేక ప్రచారం 3.0 యొక్క మిగిలిన కాలంలో ఇప్పటివరకు సాధించిన లాభాలపై దృష్టి పెడుతుంది.

మిడ్ లైఫ్ అప్‌గ్రేడ్ మరియు బియాస్ రీ-పవర్ కోసం కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:రక్షణ మంత్రిత్వ శాఖ అక్టోబర్ 16, 2023న న్యూ ఢిల్లీలో "INS బియాస్" యొక్క మిడ్ లైఫ్ అప్‌గ్రేడ్ మరియు రీ-పవర్ కోసం కొచ్చికి చెందిన M/S కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (CSL)తో మొత్తం రూ. 313.42 కోట్లు INS బియాస్ బ్రహ్మపుత్ర క్లాస్ ఫ్రిగేట్‌లో ఆవిరి నుండి డీజిల్ ప్రొపల్షన్‌కు తిరిగి శక్తినిచ్చే మొదటిది. 2026లో మిడ్ లైఫ్ అప్‌గ్రేడ్ మరియు రీ-పవరింగ్ పూర్తయిన తర్వాత, INS బియాస్ ఆధునీకరించబడిన ఆయుధ సూట్ మరియు అప్‌గ్రేడ్ చేసిన పోరాట సామర్థ్యంతో భారత నావికాదళంలోని యాక్టివ్ ఫ్లీట్‌లో చేరుతుంది.

ట్రాన్స్‌ఫార్మేటివ్ మెయిడెన్ రీ-పవరింగ్ ప్రాజెక్ట్ భారత నౌకాదళం యొక్క నిర్వహణ తత్వశాస్త్రం మరియు M/s CSL యొక్క మరమ్మత్తు సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ 50 కంటే MSMEలను కలిగి ఉంటుంది మరియు 3500 కంటే ఎక్కువ మంది సిబ్బందికి ఉపాధి కల్పనకు దారి తీస్తుంది.

భారత ప్రభుత్వం యొక్క మేక్-ఇన్-ఇండియా చొరవకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఆత్మనిర్భర్ భారత్ యొక్క గర్వించదగిన జెండాను కలిగి ఉంటుంది.

'టెక్‌తత్వ ఫెస్టివల్ 2023'కి ముఖ్య అతిథిగా మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఉ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఎలక్ట్రానిక్స్ ఉ ఐటీ శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ రేపు తన ఆల్మా మేటర్ మణిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని సందర్శించనున్నారు. వార్షిక టెక్‌తత్వ ఫెస్టివల్ 2023 ప్రారంభోత్సవానికి అతను ముఖ్య అతిథిగా హాజరవుతారు, అక్కడ అతను విద్యార్థులతో ఫ్రెర్‌సైడ్ చాట్‌లో సంభాషిస్తారు. రోబోటిక్స్ కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ల్యాబ్‌ను కూడా ఆయన ప్రారంభించనున్నారు

వండుగ ఇతివృత్తానికి అనుగుణంగా, "న్యూ ఇండియా" యొక్క ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్‌స్కేప్‌లో ఈ రోజు యువ భారతీయులకు అందుబాటులో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి కూడా మంత్రి మాట్లాడే అవకాశం ఉంది. దేశ యువతకు గట్టి న్యాయవాది, మంత్రి ప్రస్తుత తరానికి, ముఖ్యంగా సాంకేతిక రంగంలో అపూర్వమైన సామర్థ్యాన్ని స్థిరంగా హైలైట్ చేశారు.

ఓనీూ శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ తన మునుపటి ప్రకటనలలో, ఆధునిక భారతదేశ చరిత్రలో నేటి తరం అత్యంత అదృష్టవంతులని తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యాన్ని సాధించే దిశగా వారి సహకారం భారతదేశాన్ని ఎలా ముందుకు నడిపించగలదో హైలైట్ చేశారు.

1981లో, MoS శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ మణిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చేరారు, అక్కడ అతను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందాడు. తదనంతరం, 1986లో, అతను ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చికాగో నుండి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. 'ఫాదర్ ఆఫ్ పెంటియమ్ చిప్'గా పేరుగాంచిన వినోద్ ధామ్ ఇంటెల్‌లో చేరడానికి మంత్రిని వ్యక్తిగతంగా ఎంపిక చేశారు, అక్కడ అతను 1988 నుండి 1991 వరకు పనిచేశాడు. ఇంటెల్‌లో తన పదవీకాలంలో, మంత్రి సీనియర్ డిజైన్ ఇంజనీర్‌గా మరియు i486 ప్రాసెసర్ రూపకల్పనకు బాధ్యత వహించే ఆర్కిటెక్చరల్ టీమ్‌లో కీలక పాత్ర పోషించింది.

ఒక వ్యాపారవేత్తగా, మంత్రి 1994లో BPL మొబైల్‌ను స్థాపించారు, ఇది భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీలలో ఒకటి. అతను భారత సాయుధ బలగాల పట్ల స్థిరమైన నిబద్ధతతో పరోపకారి కూడా.

TechTatva ఫెస్టివల్ 2023, నాలుగు రోజుల పాటు దేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన సాంకేతిక ఉత్సవాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది మరియు విద్యార్థుల కోసం కర్నాటకలో ఇది అతిపెద్ద ఈవెంట్. తన పర్యటనలో, మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ భారతదేశ ఉఆఖకి యువ భారతీయులు ఎక్కడ మరియు ఎలా దోహదపడగలరు అనే దానిపై వెలుగునిస్తారు. అతను వినూత్న ఆలోచనలను అన్వేషించడానికి, వ్యక్తిగత వెంచర్‌లను ప్రారంభించే మార్గాలపై తన ఆలోచనలను పంచుకుంటాడు మరియు డిజిటల్ ఎకానమీ యొక్క సామర్థ్యాన్ని నొక్కిచెప్పే అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పరిశోధిస్తాడు.

లోతట్టు జలమార్గాల రవాణా గేమ్-ఛేంజర్‌గా నిరూపించబడింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారతదేశంలో అంతర్గత జలమార్గాల ప్రకృతి దృశ్యాన్ని మార్చవలసిన ప్రాముఖ్యతను ధృవీకరించారు.

అంతర్గత జలమార్గాల రవాణాకు సంబంధించి కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ రాసిన వ్యాసం గురించి ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి లోతట్టు జలమార్గాలు పర్యావరణ అనుకూల మైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా విధానంగా అవతరించడం గురించి మాట్లాడారు.

20 14 తర్వాత, అంతర్గత జలమార్గాల రవాణా ఒక గేమ్- ఛేంజర్‌గా ఎలా రూపుదిద్దుకుంటుందో అలాగే పర్యావరణ అనుకూలమైన మరియు తక్కువ ఖర్చుతో కూడుకున్న రవాణా మార్గంగా ఎలా అభివృద్ధి చెందిందో వివరిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 17: కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన ఇవాళ నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామం వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాయిచూర్ వైపు నుండి హైదరాబాదు వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు హైదరాబాదు వైపు నుండి మక్తల్ వైపు వస్తున్న స్కూటీపై ఇద్దరు యువకులు వస్తుండగా స్కూటీ, బస్సు ఢీకొన్న సంఘటనలో డ్రైవింగ్ చేస్తున్న ఉదయ్ అనే యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, తీవ్ర గాయాలపాలైన అఖిల్ను జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు.

మృతులు హైదరాబాద్ కు చెందిన వారుగా భావిస్తున్నారు.

వారి దగ్గర ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పూర్తిస్థాయి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పోలీసులు మక్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆదాయపు పన్ను శాఖ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సోదాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: కొంతమంది ప్రభుత్వ కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు వారి సహచరుల విషయంలో ఆదాయపు పన్ను శాఖ సెర్చ్ ఉ సీజ్ చేసే చర్యను నిర్వహించింది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు న్యూఢిల్లీ రాష్ట్రాలలో సెర్చ్ యాక్షన్ సమయంలో దాదాపు 55 ప్రాంగణాలు కవర్ చేయబడ్డాయి.

ఃఆఱ ప్రెస్ రిలీజ్ ప్రకారం, లూజ్ షీట్లు, డాక్యుమెంట్ల హార్డ్ కాపీ మరియు డిజిటల్ డేటా రూపంలో పెద్ద సంఖ్యలో నేరారోపణ సాక్ష్యాలు కనుగొనబడ్డాయి మరియు స్వాధీనం చేసుకున్నాయి. పన్ను ఎగవేత యొక్క విధానం-ఈ కాంట్రాక్టర్లు బోగస్ కొనుగోళ్లను బుక్ చేయడం, సబ్-కాంట్రాక్టర్‌లతో ఖర్చులను అసలైన క్లెయిమ్ చేయడం మరియు అనర్హమైన ఖర్చులను క్లెయిమ్ చేయడం ద్వారా ఖర్చుల ద్రవ్యోల్బణం ద్వారా వారి ఆదాయాన్ని తగ్గించడంలో పాలుపంచుకున్నారని గుర్తించబడింది. కాంట్రాక్ట్ రసీదుల వినియోగంలో అక్రమాలు గుర్తించబడ్డాయి, దీని ఫలితంగా భారీ లెక్కలు చూపని నగదు ఉత్పత్తి మరియు అప్రకటిత ఆస్తుల సృష్టి జరిగింది.

వస్తువుల రసీదు నోట్ (ఉఖీఔ) ధ్రువీకరణలో వ్యత్యాసాల రూపంలో ఖర్చుల ద్రవ్యోల్బణాన్ని సూచించే సాక్ష్యం శోధన సమయంలో కనుగొనబడింది. బుక్ చేసిన కొనుగోళ్లు మరియు వస్తువుల వాస్తవ భౌతిక రవాణాకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో భారీ వ్యత్యాసాల సాక్ష్యాలు కూడా బయటపడ్డాయి, సబ్-కాంట్రాక్టర్‌లతో బోగస్ లావాదేవీలకు సంబంధించి, వీరిలో కొందరు కూడా శోధన సమయంలో కవర్ చేశారు. ఇంకా, ఈ కాంట్రాక్టర్లు వ్యాపారేతర ప్రయోజనాల కోసం బుకింగ్ ఖర్చులలో కూడా పాలుపంచుకున్నారు. అసంధాన ఖర్చుల దావాకు సంబంధించిన ఆధారాలు కూడా కనుగొనబడ్డాయి మరియు స్వాధీనం చేసుకున్నాయి. అసెస్సీలు, సబ్-కాంట్రాక్టర్లు మరియు అసోసియేట్‌ల ప్రాంగణంలో, నిర్దిష్ట నగదు హ్యాండ్లర్‌లతో సహా, ఖాతా పుస్తకాలలో నమోదు చేయబడని పెద్ద ఎత్తున లెక్కించబడని నగదు లావాదేవీలు కూడా శోధన సమయంలో కనుగొనబడ్డాయి. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని సుమారు రూ.94 కోట్ల నగదు, రూ.8 కోట్లకుపైగా బంగారు, వజ్రాభరణాలు స్వాధీనం చేసుకుని, మొత్తం రూ. 102 కోట్లు. ఇంకా, రిస్ట్ వాచీల వ్యాపార ంలో నిమగ్నమై ఉందని ఒక ప్రైవేట్ జీతం పొందే ఉద్యోగి ప్రాంగణంలో దాదాపు 30 విలాసవంతమైన మణి కట్టు గడియారాల కాష్ కనుగొనబడింది.

ఐటీ హబ్‌గా విశాఖ అభివృద్ధి చెందబోతోంది: సీఎం జగన్

అమరావతి, అక్టోబర్ 17: విశాఖ ఐటీ హబ్‌గా మారబోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పరవాడ సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. అలాగే బీచ్ క్లీనింగ్ సమకూర్చిన యంత్రాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సోమవారం తన విశాఖ పర్యటన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలోని రుషికొండలో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివర అంటే డిసెంబరు నెల లోపు ఈ మార్పు ఉంటుందని ప్రకటించారు. అంతేకాకుండా హైదరాబాద్, బెంగళూరు మాదిరిగా వైజాగ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.

వైజాగ్ కూడా ఐటీ హబ్‌గా మారుతుంది. ఇప్పటికే విద్యాసంస్థల కేంద్రంగా మారింది కూడా. ఏటా 15 వేల మంది ఇంజనీర్లు తయారవుతున్నారు. రా

100% ప్రజా ఫిర్యాదులను పరిష్కరించిన గనుల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:గనుల మంత్రిత్వ శాఖ మరియు దాని ఫీల్డ్ ఫార్మేషన్‌లు మరియు అఖూఇలు ప్రత్యేక ప్రచారం 3.0 కింద నియమాలు/ప్రక్రియల సడలింపు, రికార్డుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదులు మరియు దాని నియంత్రణలో ఉన్న కార్యాలయాల్లో వర్క్‌ప్లేస్ అనుభవాన్ని పెంచడం వంటి పెండింగ్‌లో ఉన్న విషయాలను పారవేసేందుకు లక్ష్యాలను నిర్దేశించాయి. పెండింగ్‌లో ఉన్న రిఫరెన్స్‌ల పారవేయడం కోసం చేసిన ప్రత్యేక ప్రయత్నం ప్రజా ఫిర్యాదులు, ఎఓఅ సూచనలు (క్యాబినెట్ ప్రతిపాదనలు) మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి స్వీకరించిన సూచనలను పరిష్కరించడంలో 100% విజయాన్ని సాధించింది. అంతేకాకుండా, గనుల మంత్రిత్వ శాఖ ఖఓ సూచనలలో కూడా 100% విజయాన్ని సాధించడానికి దగ్గరగా ఉంది.

ప్రకృతికి తిరిగి ఇవ్వాలనే దాని ఒత్తిడితో, మంత్రిత్వ శాఖ మరియు దాని క్షేత్ర నిర్మాణాలు కంపోస్ట్ పిట్‌ల సృష్టి, మూలికా తోటలను నాటడం, సరస్సులను శుభ్రపరచడం, దేశంలోని వివిధ మూలల్లో ఉన్న తన ఉద్యోగులకు బహిరంగ వినోద సౌకర్యాలను అందించడం వంటి వాటితో పురోగమించాయి.

రైస్ మిల్లులలో విజిలెన్స్ తనిఖీలు ..

కరీంనగర్, అక్టోబర్ 17:కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో శంకరపట్నం మండలంలో రైస్ మిల్లులలో మంగళవారం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు తనిఖీలు నిర్వహించి రైస్ మిల్లు యజమానుల అవినీతి అక్రమాలను బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ, మండలంలోని కేశవపట్నం శివారులో గల ఎస్ వి ఇండస్ట్రీస్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యాన్ని 2021/2022 బాకీ 532 క్వింటాళ్లు, 2022/2023 10760 క్వింటాళ్లు ప్రభుత్వానికి బాకీ ఉన్నారని వెల్లడించారు. ప్రస్తుతం అక్రమంగా నిల్వ ఉంచిన సిఎంఆర్ , ప్రభుత్వం అందించే ఉచిత రేషన్ బియ్యం సుమారు 15 క్వింటాళ్లు నిల్వ ఉన్నాయని తనిఖీలలోవెల్ల డైందని అన్నారు.

అంబాలాపూర్ లో గల శ్రీరామ మాడ్రన్ రైస్ మిల్లును కూడ తనిఖీలు చేశామని ,తమ తనిఖీల్లో వెల్లడైన పూర్తి సమాచారాన్ని నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లోని సీల్దాలో శ్రీరామ మందిర నేపథ్యం గల దుర్గాపూజ పండల్‌ను ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:పశ్చిమ బెంగాల్‌లోని సీల్దాలో శ్రీరామ మందిర నేపథ్యం గల దుర్గాపూజ పండల్‌ను కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ అమిత్ షా ప్రసంగిస్తూ.. దుర్గామాత ఆశీస్సులు పొందేందుకు మాత్రమే తాను ఈరోజు ఇక్కడికి వచ్చానని అన్నారు. దుర్గ మాత ఎప్పుడూ సత్యాన్ని కాపాడేందుకు పోరాడుతుందని, రక్తబీజ నుంచి శుంభ-నిశుంభ వరకు ఎందరో రాక్షసులను సంహరించింది. ఈ తొమ్మిది రోజులు పశ్చిమ బెంగాల్‌కు పండుగ రోజులని, బెంగాల్ అంతటా ఉన్న పండల్స్ అన్నీ మా దుర్గా భక్తిలో మునిగిపోయాయని శ్రీ షా అన్నారు.

నవరాత్రుల సందర్భంగా దేశం మొత్తం వివిధ రూపాల్లో దుర్గాదేవిని పూజిస్తుందని కేంద్ర హోంమంత్రి తెలిపారు. గుజరాత్‌లో, మా దుర్గా మండపాన్ని అలంకరించడం ద్వారా పూజలు చేస్తారు, తూర్పు భారతదేశంలో, ప్రజలు దుర్గా పూజా ఫలకాలలో శక్తిని పూజిస్తారు మరియు ఉత్తర భారతదేశంలో కూడా ప్రజలు అనేక ఆచారాల ద్వారా శక్తిని పూజిస్తారు. బెంగాల్‌తో సహా యావత్ దేశ ప్రజలకు సుఖ సంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని దుర్గాదేవిని ప్రార్థించేందుకు తాను వచ్చానని శ్రీ అమిత్ షా తెలిపారు. బెంగాల్‌లో అవినీతి, అన్యాయం, దౌర్జన్యాలను త్వరగా అంతం చేసే శక్తిని ప్రసాదించాలని మా దుర్గను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తికాకముందే ఈ దుర్గాపండలం ప్రపంచవ్యాప్తంగా రామమందిర సందేశాన్ని వ్యాప్తి చేస్తోందని ఆయన అన్నారు.

తల సేమియా బాధితులకు అండగా జగన్- తక్షణసాయంగా రెండు లక్షలు అందజేత

అమరావతి, అక్టోబర్ 17:ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారు. వీరికి వైద్యం అందించే స్తోమత తల్లికి లేకపోవడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. కసింకోట మండలం విస్సన్నపేట గ్రామానికి చెందిన నడిశెట్టి గుణసాగర్ (13), నడిచెట్టి లోకేష్ (11) పుట్టిన రెండో సంవత్సరం నుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోమవారం అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బాధ్యత తీసుకుని తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులను ముఖ్యమంత్రి సభా ప్రాంగణము వద్దకు తీసుకువచ్చారు. సభ ముగించుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తున్న సమయంలో మంత్రి అమర్నాథ్ ఈ చిన్నారులను ఆయనకు చూపించారు. వెంటనే ఆయన చిన్నారులను చూసి ముఖ్యమంత్రి చెలినీచిపోయారు.

బిడ్డల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వీరికి వైద్య సహాయం అందించాలంటే లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని సంబంధిత వ్యక్తులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో స్పందించిన ఆయన చరో లక్ష రూపాయలు తక్షణ సహాయం కింద ఆ కుటుంబానికి అందించాలని కలెక్టర్ రవి పటాన్శెట్టిని ఆదేశించారు. అలాగే మెరుగైన వైద్యం అందించేందుకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం భరిస్తుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధితులు తల్లి నడిశెట్టి లక్ష్మికి భరోసా ఇచ్చారు. వీలైనంత త్వరగా వీరికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని ముగించుకుని కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ నడిశెట్టి లక్ష్మికి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. తమ బిడ్డలకు ఈ సహాయం అందించిన మంత్రి అమర్నాథ్కు లక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ యు.మాణిక్యం అప్పారావుకు కూడా వారు ధన్యవాదాలు తెలియజేశారు.

విజయవంతంగా జమ్మూ & కాశ్మీర్ షెరేబీబీ వద్ద 224 మీటర్ల వయాడక్ట్ (2-లేన్) నిర్మాణంలో రూ. 12 కోట్ల అంచనా వ్యయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ జమ్మూ & కాశ్మీర్‌లో ఒక పోస్ట్‌లో మాట్లాడుతూ, మేము 12 కోట్ల అంచనా వ్యయంతో షెరేబీబీ వద్ద 224 మీటర్ల వయాడక్ట్ (2-లేన్) నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసాము.శ్రీ గడ్కరీ మాట్లాడుతూ ఈ మౌలిక సదుపాయాలు ఔఊ-44లోని రాంబన్ నుండి బనిహాల్ వరకు ఉన్నాయి. ఈ 224-మీటర్ల విభాగం, విస్తృత ప్రాజెక్ట్‌లో భాగంగా, ప్రయాణ దూరాన్ని 125 మీటర్లు తగ్గించడమే కాకుండా, ఏటవాలు ప్రవణతలను తగ్గించడమే కాకుండా, 80 డిగ్రీల కంటే ఎక్కువ కొండ వాలు కోణంతో నిటారుగా కత్తిరించే అవసరాన్ని కూడా నివారిస్తుంది. ఇంకా, ఇది షెరేబీబీ ఏరియా గ్రేడియంట్ల యొక్క సవాలు భూభాగాన్ని దాటవేస్తూ, వాహనాల సాఫీగా ప్రవాహాన్ని గణనీయంగా సులభతరం చేస్తుంది.ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని మరియు దాని మొత్తం కనెక్టివిటీని పెంచుతుందని గమనించడం ముఖ్యం అని మంత్రి అన్నారు. గౌరవ నీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీజీ గారి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో జమ్మూ & కాశ్మీర్ రాష్ట్రానికి అసాధారణమైన హైవే మౌలిక సదుపాయాలను అందించాలనే మా నిబద్ధతలో మేము స్థిరంగా ఉన్నామని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి ఝలక్-కాంగ్రెస్‌లో చేరిన ముఖ్య నాయకులు

మెదక్, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి):పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం రాంరెడ్డి బావి గ్రామం ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రారెడ్డి, నాయకులు డి.హర్షవర్ధన్ రెడ్డి, యాదిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, సవీన్ రెడ్డి కాంగ్రెస్ లో కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతుందని, మహిపాల్ రెడ్డి అహంకారానికి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ సర్సింగ్ రావు, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ట్రెజరర్ మహిపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బాలకృష్ణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దయాకర్ రెడ్డి, శంకర్, గ్రామ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి చంద్రారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ రాజు, హరి వర్మ పాల్గొన్నారు.

విమాన ప్రయాణికులను, సిబ్బందిని గందరగోళానికి గురిచేసిన అడల్ట్ డైపర్

పనామా అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఫ్లైట్ టాయిలెట్‌లో కనిపించిన అడల్ట్ డైపర్ సిబ్బందిని, ప్రయాణికులను కాసేపు గందరగోళానికి గురి చేసింది. దాన్ని ఫ్లైట్ సిబ్బంది బాంబుగా భావించడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. దీంతో గంట పాటు గాల్లో ప్రయాణించిన ఆ విమానాన్ని చివరికి అత్యవసరంగా కిందకి దించేలాచేసింది. ఈ ఘటన కోపా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం లో గత శుక్రవారం చోటు చేసుకుంది. విమానం పనామా సిటీ లోని టోకుమెన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టంపా మీదుగా ఫ్లోరిడాకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన గంట తర్వాత ఫ్లైట్ టాయిలెట్‌లో అనారోగ్య సమస్యల కారణంగా పెద్దవాళ్లు వేసుకునే డైపర్‌ను సిబ్బంది గుర్తించారు. అది అనుమానాస్పదంగా ఉండటంతో బాంబుగా భావించి.. పై అధికారులకు సమాచారం అందించారు. అనంతరం విమానాన్ని తిరిగి పనామాకు మళ్లించారు. విమానం పనామా టోకుమెన్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కాగానే.. బాంబ్ స్క్వాడ్ గాలింపు చేపట్టింది. ఫ్లైట్‌లో ఉన్న మొత్తం 144 మంది ప్రయాణికుల్ని కిందకు దింపి.. విమానంలో అనువనువునా గాలించింది. టాయిలెట్‌లోని అనుమానాస్పద వస్తువును అడల్ట్ డైపర్‌గా గుర్తించింది. విమానంలో పేలుడు పదార్థాలు ఏవీ లేవని నిర్ధారించింది. అనంతరం విమాన ప్రయాణానికి అనుమతి ంచింది. దీంతో ఆ విమానం ఆలస్యంగా ఫ్లోరిడాకు బయలుదేరింది. ఈ ఘటనతో విమానాశ్రయంలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది.

డబ్బున్న వారికే కాంగ్రెస్ టికెట్లు - బీసీలపై రేవంత్‌రెడ్డికి చిన్నచూపు

కరీంనగర్, అక్టోబర్ 17:కాంగ్రెస్ పార్టీలో డబ్బున్న వారికే టికెట్లు కేటాయిస్తారని ఓదెల జడ్పిటిసి సభ్యుడు గంట రాములు సంచలన ఆరోపణలు చేశారు. పెద్దపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలో బీసీ ఎస్సీలను బానిసలుగా చూస్తున్నారని, టీపీసీసీ చీఫ్ రెవంత్ రెడ్డికి బీసీలపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. అగ్రవర్ణాలైన రెడ్డి, వెలమ, కమ్మలాంటి డబ్బున్న వారికే టికెట్లు- ఇచ్చి బీసీలను అవమానించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలోని 55 మందిలో ఏడుగురు వెలమ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో 45 ఏళ్లపాటు సేవలందించి పీసీసీ చీఫ్‌గా, మంత్రిగా సేవలందించిన బీసీ వర్గానికి చెందిన పొన్నాల లక్ష్మయ్యను బూతులు తిట్టి వెళ్లగొట్టడం అన్యాయమన్నారు. కానీ అదే పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాగం జనార్దన్ రెడ్డిని బతిమిలాడుకోవడం సిగ్గు చేటన్నారు.

అలాగే పెద్దపల్లి పార్లమెంట్-నియోజకవర్గంలో 2 వెలమ, ఒకటి బ్రాహ్మణ, మరొకటి వలస వచ్చిన బీసీ నాయకుడికి టికెట్లు ఇచ్చారని, టికెట్ల పంపిణీ ద్వారా స్థానిక బీసీలకు తీరని అన్యాయం చేశారని, దీనికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. టికెట్ల పంపిణీలో కర్ణాటక ఫార్ములాను అనుసరిస్తామని చెప్పిన నేతలు ప్రస్తుత టికెట్ల పంపిణీలో జరిగిన వ్యవహారంపై ఎలా స్పందిస్తారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బీసీ ఓట్లను కొల్లగొట్టేందుకు బీసీలకు టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెబుతుందని, నిజంగా చెప్పాలంటే బీసీల పట్ల కాంగ్రెస్ అసలు చిత్తశుద్ధి లేదన్నారు.

అలాగే రాహుల్ గాంధీతో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయడం వల్ల అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని, దీనిని బట్టి మిల్లర్ల నుంచి ఎవరు డబ్బులు దోచుకుంటున్నారో అర్థమవుతుందన్నారు. తాను జడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్నఓదెల మండలంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు తన ప్రమేయం లేకుండా ఎలా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వైఖరికి నిరసనగా బుధవారం తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు సి. సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తిలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భవిష్యత్తు పై నిర్ణయం తెలియజేస్తానన్నారు. అలాగే ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు ఎవరు కనీసం తనతో మాట్లాడేందుకు కూడా ప్రయత్నించలేదని, ఇలాంటి పార్టీలో ఉండే అవసరం తనకు అస్సలు లేదన్నారు

'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే.. శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ స్నెవ్ స్);లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే ప్రధానిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేదా, ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ని నామినేట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నట్లు చెప్పారు.కేంద్రంలోని అధికార ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా దేశంలోని 28 ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆయా పార్టీలన్నీ 'ఇండియా' (ఎజెఆఎం) పేరుతో కూటమిని ఏర్పాటు చేశాయి. ఇందులో కాంగ్రెస్ తో పాటు జనతాదళ్, ఆర్జేడీ, టీఎంసీ, ఎన్సీపీ, ఎస్పీ సహా పలు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే సర్కార్‌ను ఎలాగైనా గద్దె దించాలని కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేని మట్టికరిపించి కేంద్రంలో విపక్షాల కూటమి 'ఇండియా' అధికారంలోకి వచ్చే అకవాశాలు ఉన్నాయని శశిథరూర్ అన్నారు.'2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక పార్టీ కాదు. అందుకని ఫలితం వెలువడిన తర్వాత కూటమిలోని అన్ని పార్టీల నాయకులు కలిసి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. 'ఇండియా' కూటమి నుంచి ప్రధాని అభ్యర్థిగా.. కూటమిలోని అన్ని పార్టీలకు ఆమోదయోగ్యమైన అభ్యర్థిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. కాబట్టి కాంగ్రెస్ అధిష్టానం మల్లికార్జున ఖర్గే లేదా, రాహుల్ గాంధీలో ఎవరో ఒకరిని ప్రధాని అభ్యర్థిగా ఎంపిక చేస్తుందని నేను భావిస్తున్నాను' అని థరూర్ వివరించారు. ఇక ప్రధానిగా ఖర్గేకి అవకాశం ఇస్తే దేశానికి తొలి దళిత ప్రధానిగా ఆయన రికార్డు సృష్టిస్తారని అన్నారు. ఖర్గే వైపు మొగ్గుచూపడానికి ఇది ప్రధాన కారణంగా నిలుస్తుందని చెప్పారు. అయితే, కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కావడంతో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే అవకాశం లేకపోలేదని శశి థరూర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఓటరు చైతన్య రథం జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి): 100 శాతం ఓటింగ్ లక్ష్యం ,సాధారణ ఎన్నిక లో బాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం ఓటరు చైతన్య రథం ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ జిల్లా లో రెండు నియోజక వర్గాల్లో ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని .100 శాతం ఓటింగ్ లక్ష్యం గా ప్రచారం చేస్తుందని తెలిపారు."నేను కచ్చితంగా ఓటు వేస్తాను "అనే నినాదం తో ప్రజలు అందరూ ఓటింగ్ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ,ఓటరు చైతన్య రథం జిల్లా లో 44 రోజుల గా అంటే తేదీ 17-10-2023 నుంచి 28- 10 - 2023 వరకు ప్రధాన కూడళ్లు,మార్కెట్స్, బస్ స్టాండ్ లు, జాతరలు ,షాపింగ్ మాల్స్, కాలనీ లో లో తండ ల లో ప్రచారం చేస్తుందని , తెలంగాణ సంస్కృతిక శాఖ కళాకారులు అట పాట లతో ప్రజలకు చైతన్యం కల్గించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి మరియు అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ రమేష్,జిల్లా స్టేన్స్ అధికారి రాజిరెడ్డి, ఆజూతీనీ ఏడు కొండలు ,కళాకారులు ,తదితరులు పాల్గొన్నారు.ఏఏఏఏఏఏ

సరిహద్దు చెక్ పోస్టులను తనిఖీ చేసిన కామారెడ్డి ఎస్పీ

కామారెడ్డి, సెప్టెంబర్ 17:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి మద్యం, నగదు, ఇతర నిషేధిత పదార్థాలు, వస్తువులు కామారెడ్డి జిల్లాలోనికి రాకుండా చూసేందుకు మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సలాబత్పూర్ వద్ద, జుక్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోపూర్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

24/7 అన్ని వాహనాలను పూర్తిగా, క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్.సింధు శర్మ తెలిపారు. మంగళవారం రెండు చెక్ పోస్టులను తనిఖీ చేసి అక్కడున్న అధికారులకు తగు సూచనలు, సలహాలు చేయడం జరిగింది.

అయిదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు. 15 లక్షల ఆరోగ్య బీమా

హైదరాబాద్, అక్టోబర్ 17:ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల ఆరోగ్య బీమా ప్యాకేజీ అందిస్తామని బీఎస్పీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ లో మంగళవారం తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.

కాన్షీ యువ సర్కార్ పేరిట యువతకు అయిదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు.

ఆ పది లక్షల ఉద్యోగాల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.

ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, ప్రతి ఏడాది మండలానికి 100 మంది విద్యార్థులకు విదేశీ విద్యను అందిస్తామని తమ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తామన్నారు.

ప్రతి సంవత్సరం రూ.25వేల కోట్లతో పౌష్టికాహార, ఆరోగ్య బడ్జెట్ ప్రవేశ పెడతామన్నారు.

భీమ్ రక్షా కేంద్రాల కింద వృద్ధులకు వసతి, ఆహారం, వైద్యం అందిస్తామన్నారు.

గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ 2023ను ప్రారంభించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ 2023 మూడవ ఎడిషన్‌ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముంబైలో ప్రారంభించారు. భారత సముద్ర నీలి ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన బ్లూప్రింట్ 'అమృత్ కాల్ విజన్ 2047'ను కూడా ప్రధాన మంత్రి ఆవిష్కరించారు. ఈ భవిష్యత్ ప్రణాళికకు అనుగుణంగా, భారతీయ సముద్ర నీలి ఆర్థిక వ్యవస్థ కోసం 'అమృత్ కాల్ విజన్ 2047'తో అనుసంధానించబడిన రూ. 23,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి ప్రారంభించారు, జాతికి అంకితం చేశారు మరియు పునాది రాయి వేశారు. దేశ సముద్ర రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ సదస్సు ఒక అద్భుతమైన వేదికను అందిస్తుంది.

గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ 2023 యొక్క 3వ ఎడిషన్‌కు ప్రతి ఒక్కరినీ స్వాగతించిన ప్రధాన మంత్రి, 2021లో సమ్మిట్ జరిగినప్పుడు కోవిడ్ మహమ్మారి యొక్క అనిశ్చితితో ప్రపంచం మొత్తం ఎలా అతలాకుతలమైందో ఆయన గుర్తు చేసుకున్నారు మరియు కొత్త ప్రపంచం అని నొక్కిచెప్పారు. ఆర్డర్ ఈ రోజు రూపుదిద్దుకుంటోంది. మారుతున్న ప్రపంచ క్రమంలో, ప్రపంచం కొత్త ఆకాంక్షలతో భారతదేశం వైపు చూస్తోందని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రపంచంలో భారత ఆర్థిక వ్యవస్థ నిరంతరం బలపడుతోందని, భారతదేశం ప్రపంచంలోని అగ్రశ్రేణి 3 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా మారే రోజు ఎంతో దూరంలో లేదని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యంలో సముద్ర మార్గాల పాత్రను నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, కరోనా అనంతర ప్రపంచంలో విశ్వసనీయమైన ప్రపంచ సరఫరా గొలుసు యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు.

భారతదేశం యొక్క సముద్ర సామర్థ్యాలు ఎల్లప్పుడూ ప్రపంచానికి మేలు చేస్తున్నాయని చరిత్ర నిరూపిస్తున్నదని ప్రధాన మంత్రి అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు చేపట్టిన క్రమబద్ధమైన చర్యలను ప్రధాన మంత్రి జాబితా చేశారు. ప్రతిపాదిత భారతదేశం-మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్‌పై చారిత్రాత్మక ఉ20 ఏకాభిప్రాయం యొక్క పరివర్తన ప్రభావాన్ని ఆయన నొక్కిచెప్పారు. గతంలో సిల్క్ రూట్ అనేక దేశాల ఆర్థిక వ్యవస్థను మార్చిందని, ఈ కారిడార్ కూడా ప్రపంచ వాణిజ్య చిత్రాన్ని మారుస్తుందని ఆయన అన్నారు. నెక్స్ట్ జనరేషన్ మెగా పోర్ట్, ఇంటర్నేషనల్ కంటైనర్ ట్రాన్స్ షిప్‌మెంట్ పోర్ట్, ఐలాండ్ డెవలప్‌మెంట్, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ మరియు మల్టీ మోడల్ హబ్‌లను చేపట్టడం వల్ల వ్యాపార వ్యయం తగ్గుతుందని, పర్యావరణ క్షీణత వల్ల లాజిస్టికల్ సామర్థ్యం మెరుగుపడి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో భాగం కావడానికి మరియు భారతదేశంలో చేరడానికి పెట్టుబడిదారులకు గొప్ప అవకాశం ఉందని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

రానున్న 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే సంకల్పాన్ని నెరవేర్చేందుకు నేటి భారతదేశం కృషి చేస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ప్రతి రంగంలోనూ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తోందని, భారతదేశ సముద్ర రంగం బలోపేతం కోసం చేస్తున్న కృషిని ప్రస్తావించారు. గత దశాబ్దంలో, భారతదేశంలోని ప్రధాన ఓడరేవుల సామర్థ్యం రెండింతలు పెరిగిందని, పెద్ద ఓడల టర్నరౌండ్ సమయం 2014లో 42 గంటలతో పోలిస్తే 24 గంటల కంటే తక్కువకు తగ్గిందని ప్రధాని తెలియజేశారు. కొత్త రోడ్ల నిర్మాణాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. పోర్ట్ కనెక్టివిటీని పెంచడానికి మరియు తీరప్రాంత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి సాగర్‌మాల ప్రాజెక్ట్‌ను తాకింది. ఈ ప్రయత్నాలు ఉపాధి అవకాశాలను మరియు జీవన సౌలభ్యాన్ని అనేక రెట్లు పెంచుతున్నాయని ప్రధాన మంత్రి అన్నారు.

"సంవృద్ధి కోసం నౌకాశ్రయాలు మరియు ప్రగతి కోసం ఓడరేవులు" అనే ప్రభుత్వ దృక్పథం గ్రౌండ్ లెవెల్లో పరివర్తనాత్మక మార్పులను తీసుకువస్తోంది", 'ఉత్పాదకత కోసం ఓడరేవులు' అనే మంత్రాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు. లాజిస్టిక్స్ రంగాన్ని మరింత సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా చేయడం ద్వారా ఆర్థిక ఉత్పాదకతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రధాన చర్యలు తీసుకుంటోందని శ్రీ మోదీ తెలియజేశారు. భారతదేశంలో కోస్టల్ షిప్పింగ్ మోడ్‌లు కూడా ఆధునికీకరించబడుతున్నాయని మరియు గత దశాబ్దంలో తీరప్రాంత కార్గో ట్రాఫిక్ రెట్టింపు అయ్యిందని, తద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన లాజిస్టిక్ ఎంపికను అందించిందని ఆయన నొక్కిచెప్పారు. భారతదేశంలో అంతర్గత జలమార్గాల అభివృద్ధికి సంబంధించి, జాతీయ జలమార్గాల కార్గో హ్యాండ్లింగ్ నాలుగు రెట్లు పెరిగిందని ప్రధాన మంత్రి తెలియజేశారు. గత 9 ఏళ్లలో లాజిస్టిక్స్ పనితీరు నూచికలో భారతదేశం సాధించిన మెరుగుదల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

నౌకానిర్మాణం మరియు మరమ్మత్తు రంగంపై ప్రభుత్వం దృష్టి సారించడం గురించి ప్రధాని మాట్లాడారు. స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ భారత్ సామర్థ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ''రాబోయే దశాబ్దంలో ఓడల తయారీలో అగ్రగామి ఐదు దేశాల్లో భారత్ ఒకటిగా అవతరించబోతోంది. 'మేక్ ఇన్ ఇండియా - మేక్ ఫర్ ద వరల్డ్' అనేది మా మంత్రం", అని ప్రధాన మంత్రి అన్నారు. మారిటైమ్ క్లస్టర్ల ద్వారా ఈ రంగంలోని వాటాదారులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలియజేశారు. చాలా చోట్ల షిప్-బిల్డింగ్ మరియు రిపేర్ సెంటర్లు అభివృద్ధి చేయబడతాయి. షిప్ రీసైక్లింగ్ రంగంలో భారత్ ఇప్పటికే రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఈ రంగానికి నికర-సున్నా వ్యూహం ద్వారా భారతదేశంలోని ప్రధాన ఓడరేవులను కార్బన్-న్యూట్రల్‌గా మార్చే ప్రయత్నం గురించి కూడా ఆయన తెలియజేశారు. "గ్రీన్ ప్లానెట్‌ను రూపొందించడానికి బ్లూ ఎకానమీ మాధ్యమంగా ఉండే భవిష్యత్తు వైపు మేము కదులుతున్నాము".

సముద్ర సంబంధ రంగంలోని ప్రముఖులు దేశంలోకి ప్రవేశించడానికి భారతదేశంలో పని జరుగుతోందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు మరియు అహ్మదాబాద్‌లోని ఉఎఊ సిటీని అదే సమయంలో డిస్కౌంట్‌లను అందిస్తూ ఆర్థిక సేవగా షిప్ లీజింగ్‌ను ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రపంచంలోని 4 గ్లోబల్ షిప్ లీజింగ్ కంపెనీలు కూడా GIFT IFSCలో నమోదు చేసుకోవడం పట్ల శ్రీ మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమ్మిట్‌లో ఉన్న ఇతర షిప్ లీజింగ్ కంపెనీలను కూడా GIFT IFSCలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

''భారతదేశంలో విస్తారమైన తీరప్రాంతం, బలమైన నదీతీర పర్యావరణ వ్యవస్థ మరియు సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం ఉన్నాయి, ఇవి మారిటైమ్ టూరిజం కోసం కొత్త అవకాశాలను సృష్టిస్తాయి'' అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశంలోని దాదాపు 5 వేల సంవత్సరాల నాటి లోథాల్ డాక్‌యార్డ్‌ను ప్రపంచ వారసత్వ సంపదగా పేర్కొన్న ఆయన దానిని 'క్రెడిల్ ఆఫ్ షిప్పింగ్' అని పిలిచారు. ఈ ప్రపంచ వారసత్వ సంపదను కాపాడేందుకు ముంబై సమీపంలోని లోథాల్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్‌ను కూడా నిర్మిస్తున్నామని, పూర్తయిన తర్వాత పౌరులు సందర్శించాలని ఆయన కోరారు.

భారతదేశంలో సముద్ర పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచంలోనే అతి పొడవైన రివర్ క్రూయిజ్ సర్వీస్ గురించి ప్రధాని ప్రస్తావించారు. ముంబైలో రానున్న అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మరియు విశాఖపట్నం మరియు చెన్నైలలో ఆధునిక క్రూయిజ్ టెర్మినల్స్ గురించి ఆయన తెలియజేశారు. భారతదేశం తన అత్యాధునిక మౌలిక సదుపాయాల ద్వారా గ్లోబల్ క్రూయిజ్ హబ్‌గా మారే దిశగా అడుగులు వేస్తోంది.

ప్రసంగాన్ని ముగిస్తూ, అభివృద్ధి, జనాభా, ప్రజాస్వామ్యం మరియు డిమాండ్‌ల కలయికను కలిగి ఉన్న అతికొద్ది దేశాలలో భారతదేశం ఒకటి అని ప్రధాని వ్యాఖ్యానించారు. "2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన భారతదేశం కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో, ఇది మీకు సువర్ణావకాశం'' అని శ్రీ మోదీ అన్నారు మరియు భారతదేశానికి వచ్చి చేరాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు బహిరంగ ఆహ్వానం పంపారు. అభివృద్ధి మార్గం.

చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

అమరావతి అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అదేవిధంగా స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. దాంతో ఫైబర్ నెట్ కేసును కోర్టు వాయిదా వేసింది.స్కిల్ స్కామ్ కేసులో బాబు క్వాష్ పిటిషన్‌పై హరీష్ సాల్వే వర్చువల్‌గా వాదనలు వినిపిస్తున్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తున్నారు. కేసులో 17వ వర్తించదని రోహత్గీ, వర్తిస్తుందని హరీష్ సాల్వే వాదనలు కొనసాగిస్తున్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందరికీ పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది

- మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు

మేడ్చెల్ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందరికీ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని ఏ ఒక్కరూ అధైర్య పడవద్దు అని మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు.. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసినదే విడుదల అనంతరం కొంత మంది పార్టీ వీడడం పార్టీకి దూరంగా ఉండటం జరుగుతున్నాయి.మేడ్చెల్ నియోజకవర్గంలో సీటు ఆశించి సీటురాని అభ్యర్థులు పార్టీకి దూరంగా ఉండటం గ్రహించిన మైనంపల్లి హనుమంతరావ్‌మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ టికెట్ విషయమై అసంతృప్తితో ఉన్నప్పటికీ తోటి నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కూడ అసంతృప్తితో ఉన్న విషయం తెలుసుకొని వారి నివాసానికి తీసుకోన్ని వెళ్లి చర్చించదువు.

ఈ విషయమై సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించినతులు తెలిసింది. నా పై నమ్మకంతో మేడ్చెల్ కాంగ్రెస్ అభ్యర్థికి సహకరిస్తానని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు

ప్రజలని మభ్య పెట్టే బిఆర్ఎస్ మేనిఫెస్టోను నమ్మొద్దు

-భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు యామిని లక్ష్మి

ఖ్మీరాబాద్ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఒక్క ఛాన్స్ అంటూ తెలంగాణ ఉద్యమాన్ని అడ్డు పెట్టుకుని, దళితుడిని మొదటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని చేస్తామని వచ్చి కుటుంబ రాజకీయాలు చేస్తున్న కెసిఆర్ ఒక్క ఛాన్స్ అనే వాళ్ళని నమ్మొద్దు, ఓట్లు వేయద్దు అనడం పెద్ద కామెడీ గా ఉందని భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కుమారి యామిని లక్ష్మి అన్నారు. చిక్కడపల్లి లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ అంతే కాకుండా ప్రజలని మభ్య పెట్టే మేనిఫెస్టో ఇంకో పెద్ద జోక్ అని, ఒక పక్కబూఖా ఎగ్జామ్స్ క్యాలెండరు ఇవ్వకుండా, గ్రూప్ 2 పరీక్షలను పోస్టుపోన్ చేసి ఇక్కడ ప్రవల్లిక అనే విద్యార్థిని ఆత్మహత్య కి కారణమయ్యారని విమర్శించారు. ప్రజలని పనికిరాని దద్దమ్మలాగా తయారు చేసే పథకాలను బిఆర్ఎస్ చేస్తుందనీ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమం లో భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ చింతాడ సూర్యం, రాష్ట్ర అధ్యక్షులు కాజా,హేమలత, స్టాన్లీ జోనాథన్, పొట్ట మధుకర్ స్వప్న, రాజేశ్వర్, పాల్గొన్నారు.

జేడీఎస్‌లో బీజేపీ కుంపటి.. చీలిక దిశగా దేవెగౌడ పార్టీ

బెంగళూరు, అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని జనతా దళ్ సెక్యులర్(జేడీఎస్) అధినేత హెచ్‌డీ దేవెగౌడ తీసుకొన్న నిర్ణయం ఆ పార్టీలో సంక్షోభం సృష్టించే అవకాశం కనిపిస్తున్నది. ఆ పార్టీ రెండుగా చీలిపోయే ప్రమాదం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో జేడీఎస్ చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కర్ణాటక రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సీఎం ఇబ్రహీం ఆ మేరకు సంకేతాలు ఇచ్చారు. కొంత మంది పార్టీ నేతలతో ఆయన సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో కలిసి వెళ్లొద్దని పార్టీ సుప్రీం దేవెగౌడను కోరారు. సెక్యులర్‌గా ఉన్న తన వర్గమే అసలైన జేడీఎస్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జేడీఎస్ కర్ణాటక అధ్యక్షుడిగా రాష్ట్రంలో పార్టీకి సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. తనకే అధికారం ఉంటుందని అన్నారు. 'వారు(దేవెగౌడ, కుమారస్వామి) బీజేపీతో వెళ్లాలనుకొంటే వెళ్లొచ్చు. తాము మాత్రం ఆ పని చేయలేం' అని వ్యాఖ్యానించిడం ప్రాధాన్యం సంతరించుకొన్నది. బీజేపీతో వెళ్లకూడదని తాము ఇప్పటికే నిర్ణయం తీసుకొన్నామన్నారు. తనతో చాలా మంది జేడీఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని పేర్కొన్న ఇబ్రహీం.. వారి పేర్లు చెప్పేందుకు మాత్రం తిరస్కరించారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో సమావేశం అవుతానని, భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తానని చెప్పారు.

పార్టీని వీడుతున్న నేతలు

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతో కలిసి వెళ్లకూడదని సమావేశంలో నిర్ణయం తీసుకొన్నామని, అదేవిధంగా కూటమిని ఆమోదించవద్దని దేవెగౌడను కోరుతామని ఇబ్రహీం పేర్కొన్నారు. బీజేపీతో పొత్తు ప్రకటన వల్ల కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో నేతలు పార్టీని వీడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామని, సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను ఆ కమిటీ దేవెగౌడకు వివరిస్తుందని తెలిపారు.

ఎమ్మెల్యేకు వచ్చే జీతం

బొగ్గు కార్యదర్శి "తాత్కాలిక బొగ్గు గణాంకాలు 2022-23" గణాంక ప్రచురణ విడుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా ఈరోజు ఇక్కడ అదనపు కార్యదర్శి శ్రీ ఎం. నాగరాజు, అదనపు కార్యదర్శి శ్రీమతి విస్మిత తేజ్, అదనపు కార్యదర్శి శ్రీమతి సంతోష్, డిడిజి సమక్షంలో "2022-23కి తాత్కాలిక బొగ్గు గణాంకాలు" గణాంక ప్రచురణను విడుదల చేశారు. మరియు మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు, పరిశోధకులు, విధాన రూపకర్తలు మరియు వివిధ వాటాదారుల డేటా సంబంధిత అవసరాలను తీర్చడానికి ఈ వార్షిక ప్రచురణను కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (అఆూ) నిశితంగా రూపొందించింది.

బొగ్గు మన ఆర్థిక వ్యవస్థకు ఒక అనివార్యమైన మరియు కీలకమైన స్తంభంగా మిగిలిపోయింది, వృద్ధి మరియు అభివృద్ధిని నడిపించే చోదక శక్తిగా పనిచేస్తుంది. భారతదేశంలో వాణిజ్య శక్తికి ప్రాథమిక వనరుగా, ఇతర పునరుత్పాదక ఇంధన వనరులతో పోలిస్తే దాని విశ్వసనీయత కారణంగా మన శక్తి వినియోగంలో సగానికి బొగ్గు వాటాను కలిగి ఉంది మరియు విద్యుత్ ఉత్పత్తికి ప్రధాన ఇంధనంగా ఉంది. బొగ్గు మరియు లిగ్నైట్‌కు సంబంధించిన ఖచ్చితమైన మరియు అధిక-నాణ్యత గణాంకాల లభ్యత సమర్థవంతమైన డేటా విశ్లేషణ మరియు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి చాలా ముఖ్యమైనది. "తాత్కాలిక బొగ్గు గణాంకాలు 2022-23" అనేది 2022-23 సంవత్సరానికి బొగ్గు మరియు లిగ్నైట్ రంగానికి సంబంధించిన ముఖ్యమైన డేటాను పొందుపరిచే ఏకవచన వేదికగా పనిచేస్తుంది.

తాత్కాలిక బొగ్గు గణాంకాలు 2022-23 బొగ్గు నిల్వలు, ఉత్పత్తి, బొగ్గు ఉత్పత్తి ఉ ఉత్పాదకత, పిట్-హెడ్ క్లోజింగ్ స్టాక్, క్యాప్టివ్ బ్లాక్‌లు ఉ కమర్షియల్ బ్లాక్‌ల పనితీరు, పంపకాలు, దిగుమతి, ఎగుమతి, బొగ్గు వాషరీలు, వంటి వివిధ అంశాలపై సమగ్రమైన మరియు వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. రాయల్టీ, ఆఓఈ, ఔఓఇ మొదలైనవి. ఇది బొగ్గు మరియు లిగ్నైట్ సెక్టార్ యొక్క డైనమిక్ ల్యాండ్‌స్కేప్‌పై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది, విశ్వసనీయ డేటా ఆధారంగా సమాచార నిర్ణయాలను తీసుకునేందుకు వాటాదారులను అనుమతిస్తుంది.

ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తాను... ఝాన్సీ రెడ్డి

మహబూబాబాద్, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని చిన్నవంగర,చిట్యాల, బొమ్మకల్ గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ సంకల్ప యాత్రలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పెద్దవంగర మండలంలోని చిన్నవంగర,చిట్యాల, బొమ్మకల్ గ్రామాలలో పాల్గొన్నారు. జాన్సమ్మకి బతుకమ్మలతో, బోనాలతో గ్రామం మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేయాలన్నారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేసిన బయపడవొద్దు అని, మీకు అండగా మేము ఉన్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పార్టీలకు అతీతంగా, అర్హులైన వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పథకాలు అందజేస్తామని ,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఎమ్మెల్యేగా వచ్చి జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, దాసరి శ్రీనివాస్, రంగారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, మెట్టు సౌజన్య నగేష్, పాకనాటి ఉపేందర్ రెడ్డి, హరికృష్ణ, పొడిశెట్టి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా గులాబీ జెండా : ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : పేద ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి(ఓఐం ఐతీతిబ్బనిజీ ఓనీష్ఠజీని ఖీవటటఎ) తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డి, చమన్ ఖాన్ దొడ్డి, ధరూర్ మండలం చిన్న పాడు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ అమలు కాని హామీలతో అధికారంలోకి రావాలని చూస్తుందని, వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను ఆదరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా కేంద్రాలలో పేలుళ్లు.. 10మందికి పైగా సజీవ దహనం..

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: తమిళనాడులోని విరుద్‌నగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. రెండు వేర్వేరు చోట్ల బాణసంచా కేంద్రాల్లో జరిగిన పేలుళ్ల ఘటనలో 10 మందికి పైగా సజీవ దహనవ ్యయారు.. 10కి పైగా గాయపడ్డారు. ముందుగా రంగపాళ్యంలోని ఓ కేంద్రంలో జరిగిన ప్రమాదంలో 9మృతిచెందగా.. కమ్మపట్టి గ్రామంలో ఒకరు మృతిచెందినట్టు పోలీసులు వెల్లడించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక, సహాయక సేవల సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి మంట లను అదుపు చేసేందుకు సంయుక్త ఆపరేషన్ చేపట్టారని పోలీసులు తెలిపారు. శివకాశికి సమీపంలోని బాణసంచా కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో సజీవదహనమైన 9 మృతదేహాలు గుర్తించినట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మృతులం తా అక్కడే పనిచేసే కార్మికులు అయి ఉండొచ్చని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రజినికి తొలి ఉద్యోగం: రేవంత్ రెడ్డి

-రజినీ పేరుతో కాంగ్రెస్ గ్యారంటీ కార్డును అందజేసిన రేవంత్

హైదరాబాద్ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); :కాంగ్రెస్ అధికారం లోకి రాగానే రజినికి తొలి ఉద్యోగం ఇస్తామనిటిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సోమవారం గాంధి భవన్ లో నాంపల్లి కి చెందిన వికలాంగురాలు (మరుగుజ్జు) రజినీ అనే అమ్మాయి పీజీ పూర్తి చేసిన ఉద్యోగం రాలేదు. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి ని కలిసి తన బాధను వెల్లబుచ్చుకుంది.

దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియం లో ప్రమాణ స్వీకారం ఉంటదిసోనియా రాహుల్ ఖర్గే వస్తారుఅదే రోజు కాంగ్రెస్ పార్టీ నీకు ఉద్యోగం ఇస్తదిఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చిన రేవంత్‌స్వయంగా కాంగ్రెస్ గ్యారంటీ కార్డును రజినీ పేరుతో నింపి రేవంత్ అందజేశారు.

ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ వెంటనే నిర్వహించాలి.. ఎంపీ రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్ 17 : రాష్ట్రంలో ఎంసెట్ 3వ విడత కౌన్సలింగ్ నిర్వహణపై ప్రభుత్వ ఉదాసీన వైఖరిని ఎంపీ కింజరాపు రామ్మోహన్ తప్పుబట్టారు. వేలాది విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన అంశంపై మీనమేషాలు లెక్కించడం సరికాదని హితవు పలికారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇందులో ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్రం నుంచి ఏటా లక్షలాది మంది ఎంసెట్ రాస్తుంటారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా.. ఈ ఏడాది అర్హా ఓం ఓతరంగా 2 కౌన్సెలింగ్ లకే పరిమితం చేయడం బాధాకరమన్నారు.తమకు నచ్చిన కళాశాలలో సీటు, ఎంచుకున్న కోర్సు రాలేదని.. చాలా మంది 2, 3 కౌన్సెలింగ్ ల వరకు వెళ్తుంటారని తెలిపారు. కానీ.. విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతూ.. 3వ కౌన్సెలింగ్ రద్దు చేసి, స్పాట్ అడ్మిషన్లకు మాత్రమే అనుమతిస్తామని చెప్పడం సరికాద న్నారు. ఇది కేవలం కళాశాలల యాజ మాన్యాలకు ప్రయోజనం చేకూర్చేది మినహా.. విద్యార్థులకు కాదని మండిపడ్డారు. దీనిపై విద్యాశాఖ మంత్రి, ఉన్నత విద్యామండలి కమిషన్ చైర్మన్ సైతం 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి, తప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎంతోమంది విద్యార్థులు మనస్తాపం చెంది, ఆత్మహత్యకు ప్రయత్నించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు.. తొందరపాటు నిర్ణయ

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

-టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17: అక్రమ అరెస్టులకు భయపడేది లేదని టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి అన్నారు.

సిరిసిల్లలో జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను అడ్డుకుంటామనే నెపంతో టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డిని సిరిసిల్లలోని వారి నివాసంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతమనే భయంతో ముందస్తు అరెస్టులు చేస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వారి కుటుంబాలకు తప్ప రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగలేదని విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని హెచ్చరించారు. మొ

కేసీఆర్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్

కర్మన్ ఘాట్ అక్టోబర్ 17 రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో తో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చంపాపేట్ డివిజన్ పరిధిలోని బైరామల్ గూడ సీతారామ నగర్ బస్తీకి చెందిన కరాటే యాదమ్మ మరియు పలువురు మహిళలు,పురుషులు బారాస పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సుధీర్ రెడ్డి వారి యొక్క విధివిధానాలు నచ్చి బారాస పార్టీలోకి చేరిక కావడం జరిగింది అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రత్యర్థుల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు. వారు విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలవారికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకే ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూధనరెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, గడ్డి అన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి,డివిజన్ బారాస అధ్యక్షులు ముదుపు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి,సురేందర్ రెడ్డి, నాయకులు సత్యప్రకాశ్,శేఖర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,జగదీష్ గౌడ్,వసంత, లక్ష్మి పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సర్వం సన్నద్ధం సిద్ధం : జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో సుమారు 50 వేల ఎకరాలలో పత్తి పంట పండించడం జరిగినది వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం సుమారు 328 వేల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని... పత్తి కొనుగోళ్లకు సర్వం సన్నద్ధం సిద్ధం చేశామని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు .ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో పత్తి ధర ఒక క్వింటానికి 6000 నుంచి 6800 వరకు ఉన్నది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ద్వారా కనీస మద్దతు ధరపై రూపాయలు 7,020 క్వింటాలకు పై పత్తి కొనుగోలు చేపట్టుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. మంగళవారం 2023-24 సంవత్సర న్నకు గాను పత్తి పంట కొనుగోలు పై జిల్లా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ మార్కెటింగ్ , సీసీఐ , ట్రాన్స్పోర్ట్ , వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూపత్తిని సిసిఐ వారికి అమ్ముకునే రైతులు ముఖ్యంగా తమ ఆధార్ను బ్యాంక్ అకౌంటు లింకు ఉందో లేదో ఒకసారి చూసుకోవాలన్నారు. ఆధార్ కి బ్యాంక్ అకౌంట్ తప్పకుండా అనుసంధానం చేసుకోగలరు మరియు ఆధార్ కు తమ మొబైల్ నెంబర్ కూడా అనుసంధానం చేసుకోగలరు. రైతు తమ ఆధార్ను వేలిముద్ర మరియు ముఖ గుర్తింపు మొదలగు ఆధార్ అతెంటికేషను తప్పకుండా నవీకరించుకోగలరు. పత్తి రైతు వివరాలు ఆన్లైన్లో నమోదు అయి ఉంటే మాత్రమే పత్తి రైతు సీసీఐకి కత్తి అమ్ముకునేందుకు అర్హుడు. ఆధార్ లేని రైతులు కనీసం ఆధార్ సంఖ్యపై నమోదు చేసుకుని ఉండవలెను మరియు వారు తమ వెంట ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు మరియు ఆధార్ ఎన్రోల్మెంట్ కచ్చితంగా తీసుకొని రాగలరు. పత్తి పంట కొనుగోలు విషయంలో వేములవాడ సెంటర్ పరిధిలో మూడు బోయిన్పల్లి సెంటర్ పరిధిలో ఒకటి ఇల్లంతకుంట సెంటర్ పరిధిలో ఒకటి సిరిసిల్ల సెంటర్ పరిధిలో ఒకటి మొత్తం ఆరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలు జారీ చేశారన్నారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉంచాలని, కనీస మద్దతు ధరపై అవగాహన మరియు ప్రచారం చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. సీసీఐ అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సరిపడు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మరియు ప్రతి పని దినములో సీసీ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది. వ్యవసాయ శాఖ అధికారులు తమ కిందిస్థాయి సిబ్బంది నుంచి అందరు సిబ్బంది వరకు రైతులకు ఆధార అతంటికేషన్ విషయంలో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు ఆదేశించడం జరిగినది. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్ లలో వే బ్రిడ్జి స్టాంపింగ్ మరియు కార్పొరేషన్ విషయంలో మరియు వాటి పనితీరు విషయంలో జిన్నింగ్ మిల్లు సందర్శించి వెంటనే రిపోర్ట్ సమర్పించాలని జిల్లా తూనికలు మరియు కొలతల శాఖ అధికారిని ఆదేశించడం జరిగినది. పత్తి కనుగొన్న విషయంలో కొనుగోలు తర్వాత జిన్నింగ్ మిల్ నుంచి ట్రాన్స్ పోర్టు చేసే విషయంలో కావచ్చు గోదాముల నుంచి కాటన్ బైక్స్ గాని కాటన్ సీడ్ కానీ తరలించే విషయంలో రవాణా తరఫున ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించడం జరిగినది. ప్రతి ఒక్క జిన్నింగ్ మిల్ లలో అగ్నిమాపక యంత్రాలు వాటి పనితీరు సరిగా ఉందో లేదో ఒకసారి పరిశీలించి రిపోర్ట్ సమర్పించవలసినదిగా డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ప్రతి జిన్నింగ్ మిల్లు వద్ద సిసిఐ కొనుగోలకు సంబంధించిన మరియు అవసరమైన ప్రతి ఒక్క పరికరమును అనగా కంప్యూటర్లు ప్రింటర్లు వే బ్రిడ్జి ఇంటిగ్రేషన్ ఫింగర్ ప్రింట్ స్కానర్ కెమెరా మరియు ఇతర మొదలగు పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని జిన్నింగ్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించడం జరిగినది. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్ రావు , జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీలు కార్యదర్శులు, జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య మార్కెటింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైస్ మిల్లులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు.. 15 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

శంకరపట్నం, అక్టోబర్ 17: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లులో విజిలెన్స్, సివిల్ సైప్లై అధికారులు సంయుక్తంగా మంగళవారం దాడులు నిర్వహించారు. ఇందులో అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం(తిత్రీత్రీవణజీత్రీ తీజీబితినీని తీతిఇవ) పట్టుబడడంతో పాటు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 11 వేల క్వింటాళ్ల సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం రాత్రి విజిలెన్స్ అధికారులు, కేశవపట్నం పోలీసులు కొందరి ఫిర్యాదుతో ఎస్వీ రైస్ మిల్లులో ఆకస్మికంగా తనిఖీలు ఈ సందర్భంగా 30 బ్యాగుల్లో నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యాన్ని గుర్తించారు.

పోలీ సులు వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ ఠాణాకు తరలించారు. అనంతరం రేషన్ బియ్యం స్వాధీనంపై ఎస్ఐ వీ లక్ష్మారెడ్డి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఇక సదరు మిల్లులో సీఎంఆర్‌కు సరిపడా ధాన్యం నిల్వలు లేవని విజిలెన్స్ అధికారులు పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందజేశారు.

మంగళవారం సివిల్ సైప్లై అధికారులతో పాటు విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వానికి సీఎంఆర్ డెలివరీ చేయాల్సిన 11 వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు డీటీసీఎస్ వేణుగోపాల్ తెలిపారు. నివేదికను అదనపు కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వెల్లడించారు.

కాగా, సదరు రైస్‌మిల్లు యజమాని బండారి సమ్మయ్యపై క్రిమినల్ కేసు లేదా ఆర్ఆర్ అక్ట్ కింద కేసు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే, అక్రమ రేషన్ బియ్యం నిల్వలపైనా మరో కేసు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐలు ప్రశాంత్‌రావు, అనిల్‌కుమార్, విజిలెన్స్ తహసీల్దార్ దినేశ్, సివిల్ సైప్లై ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలలో జెమిని టివి సీరియల్స్ తారగణం

కరీంనగర్ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బతుకమ్మ పండుగని తెలంగాణ రాష్ట్రమంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటోంది. ఎందులో బాగంగా జెమిని టివి సీరియల్స్ తాంలంతా ఈ తొమ్మిది రోజులు తెలంగాణలో పలు ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలలో పాల్గొనబోతున్నారు. సోమవారం కరీంనగర్ ఇందిరా గార్డెన్స్ లో జరిగే బతుకమ్మ సంబరాలలో సుందరి సీరియల్ తారలు అలాగే త్వరలో ప్రసారం కాబోతున్న సరికొత్త సీరియల్ కొత్తగా రెక్కలొచ్చెనే తారలు పాల్గొని కరీంనగర్ బతుకమ్మ సంబరాల ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేసారు. ఈ సంబరాలలో తారల ఆట పాటలతో పాటు, ఆటలలో గెలిచిన వారికి చీరలను బహుమతిగా ఇవ్వబోతున్నారు. మరి ఈ రోజు కరీంనగర్, లో జరగబో యే జెమినీ టీవీ బతుకమ్మ సంబరాల లో పలువురికి బహుమతులు అందజేసారు.

దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన 'వీర్లను' గౌరవించేందుకు దేశవ్యాప్త ప్రచారం "మేరీ మాతీ మేరా దేశ్" చివరి దశ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:దేశవ్యాప్తంగా అమృత్ కలాష్ యాత్రలతో "మేరీ మాతి మేరా దేశ్" (ఓఓఓఆ) ప్రచారం చివరి దశలోకి ప్రవేశిస్తోంది. ఈ పాన్ ఇండియా ఔట్రీచ్ చొరవ దేశంలోని ప్రతి ఇంటికి చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. గణనీయమైన సహకార ప్రయత్నంలో, బహుళ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నెహ్రూ యువ కేంద్ర సంగతన్, జోనల్ కల్చరల్ సెంటర్లు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్, ఇండియన్ పోస్ట్, మైటీ మరియు బొగ్గు, గ్రామాలు మరియు బ్లాక్ స్థాయిలలోని ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించే స్మారక పనిలో చురుకుగా నిమగ్నమై ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడంలో వారి అంకితభావాన్ని ఈ ఉమ్మడి చొరవ నొక్కి చెబుతుంది. , కమ్యూనిటీ సేవ మరియు దేశ నిర్మాణం పట్ల తమ నిబద్ధతను ప్రదర్శిస్తోంది. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ యొక్క జోనల్ కల్చర్ సెంటర్లు దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం గురించి అవగాహన కల్పించడానికి మరియు మెరుగైన ప్రచారం కోసం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే 4419 బ్లాక్‌లు మేరి మట్టిని నిర్వహించాయి. మేరా దేశ్ కార్యక్రమం మరియు ప్రజల భాగస్వామ్యం అధికంగా ఉంది.

దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన 'వీర్స్' అని పిలువబడే ధైర్యవంతులను గౌరవించటానికి "మేరీ మాతి మేరా దేశ్" అనే దేశవ్యాప్త ప్రచారం ఆగస్టు 9, 2023న ప్రారంభించబడింది. ఈ చొరవ మార్చి 12, 2021న ప్రారంభమైన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ముగింపును సూచిస్తుంది మరియు భారతదేశం అంతటా 200,000 కార్యక్రమాల నిర్వహణ ద్వారా విస్తృతమైన ప్రజా నిశ్చితార్థం (జన్ భగీదారి)ని చూసింది. మేరీ మాతీ మేరా దేశ్ ప్రచారం యొక్క ప్రారంభ దశ విస్తృతమైన ప్రచారం మరియు గణనీయమైన ప్రజల ప్రమేయంతో విశేషమైన విజయాన్ని సాధించింది. ఈ రోజు వరకు, 36 రాష్ట్రాలు/యూటీలలో 233,000 కంటే ఎక్కువ శిలాఫలకాలు నిర్మించబడ్డాయి. అదనంగా, పంచప్రాన్ ప్రతిజ్ఞతో దాదాపు 40 మిలియన్ సెల్ఫీలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడ్డాయి. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా బ్రేవ్‌హార్ట్‌లను గౌరవించే 200,000కి పైగా సన్మాన కార్యక్రమాలను నిర్వహించింది. వసుధ వందన్ థీమ్ కింద, 236 మిలియన్లకు పైగా దేశీయ మొక్కలు నాటబడ్డాయి మరియు 263,000 అమృత వాటికలు సృష్టించబడ్డాయి.

అక్టోబర్ 30 మరియు 31, 2023 తేదీలలో అమృత్ కలశ యాత్రలు కర్తవ్య పథంలో పరాకాష్టకు చేరుకుంటాయి. ఈ దేశవ్యాప్త చొరవ యొక్క గొప్ప ముగింపు సందర్భంగా, మన దేశం యొక్క ఏకత్వం మరియు వైవిధ్యానికి ప్రతీకగా ఒక స్మారక కలష్, సేకరించిన మట్టిని కలపడం కోసం ఉంచబడుతుంది. దేశం నలుమూలల నుండి మరియు అమృత వాటిక మరియు అమృత్ మహోత్సవ్ వెనోరియల్‌లో వేడుకగా ఉంచబడింది. ఈ అసాధారణ వేడుక ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆకర్షణీయమైన కాంతి మరియు ధ్వని ప్రదర్శనలతో సుసంపన్నం చేయబడుతుంది, హాజరైన వారికి గొప్ప ఇంద్రియ అనుభవాన్ని అందిస్తుంది. ప్రత్యేకంగా నిర్వహించబడిన అనుభవ మండలాలు ఈ చారిత్రాత్మక ప్రచారం యొక్క సారాంశంతో లోతుగా నిమగ్నమవ్వడానికి, దేశం యొక్క సామూహిక స్ఫూర్తిని మెచ్చుకోవడానికి మరియు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను గౌరవించటానికి ఒక లోతైన మరియు శాశ్వతమైన వారసత్వాన్ని స్థాపించడానికి వీలు కల్పిస్తాయి.

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD

M.V.O.P.NO. 205 OF 2023

Between:
Pitta Yadaiah and others
...Petitioner
AND
Mylanlabsltd
...Respondents.

To.
3. Azahar
Age: Major, Occ: Driver
R/o. 2-64/1, Suraram Main road, Jeedimetla, Quthbullapur Hyderabad, Telangana.

Please take notice that the above named petitioner filed a MVOP for Compensation against you and the said case stands posted on **03-11-2023** for your appearance.

Therefore you are hereby directed to appear before THE HON'BLE XII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD on dated: **3-11-2023** at 10.30 AM either in person or through an Advocate failing which the matter will be decided Exparty.

(BY THE ORDER OF THE COURT)

M/s. CH. T V L. NARASIMHA REDDY
M. SATISH KUMAR
Advocates
10-1-5/5-001, Prathinav Residency,
Nehru Nagar,
West Marredpally,
Secunderabad-500 026.
COUNSEL FOR THE PETITIONER

ప్రచారంలో జోరు పెంచిన ఎమ్మెల్యే రామన్న..ఆదిలాబాద్‌లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

ఆదిలాబాద్, అక్టోబర్ 17:ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న(ఓఓం ఏనీణబీ ఖీజీఎజీనినిజీ) ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి భోరజ్ మండలం కేంద్రం వరకు నాలుగు కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 మీదుగా వందలాది మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అనంతరం భోరజ్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సూచించారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ వంద సీట్లలో విజయం సాధిస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పార్టీ పటిష్టతకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం- జీఐఎస్‌లో ఎస్రి ఇండియా మాస్టర్స్ స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్, అక్టోబర్ 17:విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిన్థమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్, సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎస్రి ఇండియా 2023 సంవత్సరానికి 'మాస్టర్స్ స్కాలర్‌షిప్స్ ఇన్ జీఐఎస్' కు పది మందిని ఎంపిక చేసినట్లు ఎస్రి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగీంద్ర కుమార్ తెలిపారు. నవంబర్ 2022లో ఎస్రి ఇండియా 'జీఐఎస్ ప్రోగ్రామ్‌లో మాస్టర్స్ స్కాలర్‌షిప్‌లను' ప్రకటించిందన్నారు. ప్రతి ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో అర్హులైన పది మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఒక్కొక్కరికి లక్ష ప్రదానం చేస్తుందన్నారు. పదేళ్లు అమలు చేయడానికి ఉద్దేశించిన ఈ ప్రోగ్రామ్, జీఐఎస్, జియోఇన్ఫర్మేటిక్స్ లేదా భారతదేశంలోని ఒక సంస్థ/విశ్వవిద్యాలయంలో వారి పోస్ట్-గ్రాడ్యుయేట్ కోర్సు రెండో సంవత్సరం ప్రారంభించే భారతీయ విద్యార్థుల కోసం రూపొందించబడిందన్నారు. ఈ ఎంపికకు కఠినమైన ప్రక్రియను అనుసరించామన్నారు. స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, ప్రాజెక్ట్ సారాంశం, జ్యూరీతో ప్రెజెంటేషన్, ఇంటర్వ్యూ ఈ తరహాలో జరిగిందన్నారు. స్కాలర్‌షిప్‌తో పాటు విద్యార్థులు వారి వ్యక్తిగత ఉపయోగం కోసం ఎస్రి ఆర్జీఐఎస్ సాఫ్ట్‌వేర్‌ను కూడా పొందుతారన్నారు. విద్యార్థులు ఉన్నత సామర్థ్యాలను పొందేలా జీఐఎస్ రంగంలో గణనీయమైన కృషి చేసేందుకు మాస్టర్స్ స్కాలర్‌షిప్‌లను ప్రారంభించామని తెలిపారు. ఈ సంవత్సరం స్కాలర్‌షిప్ల కోసం పది మంది విజేతలను ప్రకటించినందుకు సంతోషంగా ఉందన్నారు. సాయిల్ సైన్స్, వాటర్ రిసోర్స్ ఇంజినీరింగ్, జియాలజీ, జియోఇన్ఫర్మేటిక్స్ వంటి విభిన్న కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థుల నుంచి స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కోసం ఎస్రి ఇండియా రెండు వందలకు పైగా దరఖాస్తులను అందుకుందన్నారు. క్షుణ్ణంగా మూల్యాంకనం చేసిన తర్వాత కింది కళాశాలలు/విశ్వవిద్యాలయాల్లో పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసిస్తున్న పది మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన స్కాలర్‌షిప్ కోసం ఎంపిక చేయబడ్డారన్నారు. షేర్ - ఏ - కశ్మీర్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ, కాశ్మీర్ టెరీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, న్యూఢిల్లీఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్ ఇడియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ విద్యాసాగర్ విశ్వవిద్యాలయం, మిడ్నాపూర్‌సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ, అహ్మదాబాద్ విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం, బెలగావి సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోఇన్ఫర్మేటిక్స్, పూణే బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మెస్రా విద్యార్థులు జీఐఎస్లో వారి జ్ఞానం, నైపుణ్యాలను పెంపొంది ంచుకోవడంలో సహాయపడటానికి దేశవ్యాప్తంగా 800 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలు, కళాశాలలతో ఎస్రి ఇండియా పని చేస్తోందన్నారు. ఇది విద్యాస్థల జీఐఎస్ విద్య, శిక్షణ, పరిశోధనలను సకాలంలో ప్రారంభించడంలో సహాయపడటానికి అభ్యాస వనరులు, ఈవెంట్‌లు, శిక్షణా కార్యక్రమాల ద్వారా అన్ని స్థాయిలలోని సంస్థలతో సహకరిస్తుందని తెలిపారు.

కంపెనీలు కుమ్మక్కై స్టీల్, సిమెంట్ ధరలు పెంచేస్తున్నాయి : నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ అక్టోబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : నూతన టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు కంపెనీలు సిద్ధంగా లేకపోవడంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల (డీపీఆర్) తయారీలో భారత జాతీయ హైవే అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ) ఇబ్బందులు ఎదుర్కొంటోందని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. నూతన టెక్నాలజీల వాడకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. క్రిసిల్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాంక్లేవ్ 2023ని ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. స్టీల్, సిమెంట్ పరిశ్రమలో దిగ్గజాలు సిండికేట్‌గా ఏర్పడి ధరలను పెంచుతున్నారని మండిపడ్డారు. డీపీఆర్‌లు సిద్ధం చేయడంలో ఎన్‌హెచ్ఏఐకి ప్రధాన సమస్యగా మారిందని, ఏ ప్రాజెక్టుకూ సరైన డీపీఆర్ లేదని చెప్పారు. డీపీఆర్‌లు రూపొందించే కంపెనీలు నూతన టెక్నాలజీ, పరిశోధనని అంగీకరించడం లేదని, డీపీఆర్‌ల ప్రమాణాలు కూడా పడిపోయాయని అన్నారు. చైనాలో రవాణా వ్యయం 8-10 శాతం ఉంటే భారత్‌లో ఇది 14-16 శాతంగా ఉందని చెప్పారు.

కొనసాగుతున్న రామ్‌సర్ సైట్‌ల చుట్టూ శుభ్రత

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:అక్టోబర్ 2 - 31, 2023 నుండి కొనసాగుతున్న స్వచ్ఛతా ప్రత్యేక ప్రచారం 3.0 సందర్భంగా, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఓనీఇఈఅఅ) రాష్ట్ర/యుటి వెట్‌ల్యాండ్ అధికారులతో కలిసి దేశవ్యాప్తంగా వివిధ అమృత్ ధరోహర్ సైట్‌లు అంటే రామ్‌సర్ సైట్‌ల చుట్టూ చిత్తడి నేలలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించింది.

పరిశుభ్రత డ్రైవ్‌లు, కలుపు మొక్కల తొలగింపు, చిత్తడి నేలలను పరిరక్షిస్తానని ప్రతిజ్ఞ చేయడం మరియు చిత్తడి నేలల మిత్రల నమోదు వంటి వివిధ కార్యకలాపాలను రాష్ట్ర మరియు UT చిత్తడి నేలల అధికారులు ఆరోగ్యకరమైన మరియు స్వచ్ఛమైన చిత్తడి నేలను నిర్వహించడం వల్ల కలిగే విలువలు మరియు ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

MoEF&CC యొక్క 'సేవ్ వెట్‌ల్యాండ్స్ క్యాంపెయిన్' కింద ఈ దేశ వ్యాప్త కార్యక్రమం నిర్వహించబడింది.

ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా 2023 ఫిబ్రవరి 2న చిత్తడి నేలల పరిరక్షణ కోసం "మొత్తం సమాజం'' విధానంగా కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ చే సేవ్ వెట్‌ల్యాండ్స్ ప్రచారాన్ని ప్రారంభించారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.